
ఇన్విటేషన్

# ట్రంప్ ఆహ్వానం

- చైనా అధ్యక్షుడికి స్పెషల్ ఇన్విటేషన్
- బాధ్యతల స్వీకరణ కార్యక్రమం



02

సెలబ్రేషన్

## పబ్లిసిటీ కంటే రియాలిటీ కే ప్రాధాన్యం

- ఏపీలో జూన్ 12న కొలువుదీరిన కూటమి ప్రభుత్వం
- ఆరు నెలలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి లోకేశ్ స్పందన



02

ఫ్రస్టేషన్

## ఇన్నాళ్లు సహించా.. ఇక ఊరుకోను

- రూమర్స్ పై సాయి పల్లవి ఫైర్
- చెత్త కథనాలు ప్రచారం చేస్తే చట్టబద్దంగా ముందుకెళ్తా
- ట్వీట్టతో రెచ్చిపోయిన హైబ్రిడ్ పిల్ల



02

ANN తెలుగు

Follow: @ANNTELUGU

13-12-2024

# మహా పత్రిక

శుక్రవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 13 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/9316 WWW.EPAPER.MAHAADAILY.COM



## మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ దే తుది నిర్ణయం

- ప్రజాపాలన పట్ల 50శాతానికి పైగా ప్రజలు సంతృప్తి
- సంక్రాంతి తర్వాత రైతు భరోసా
- కేసీఆర్ కంటే మెరుగైన పాలన అందిస్తున్నాం
- పాలనపై దృష్టి పెట్టి.. ప్రచారంలో వెనుకబడ్డాం
- ఢిల్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2లో

## అత్యుత్తమం హైదరాబాద్ బిర్యానీ

- ప్రపంచంలోనే వంద అత్యుత్తమ వంటకాలలో టాప్
- నోరూరించే బిర్యానీకి వరల్డ్ ఫ్యాన్స్
- టెస్ట్ అట్లాస్ సంస్థ ప్రపంచ వ్యాప్త పరిశోధన
- హైదరాబాద్ బిర్యానీకి 4.52 రేటింగ్

02



తెలుగువాళ్లు సహజంగానే భోజన ప్రియులు. నోరూరించే ఎలాంటి వంటకాలనైనా స్వాహా చేసేస్తారు. ఇక బిర్యానీ పేరెత్తితే దాన్ని రుచి చూడందే వదల్లేరు. మాంసాహారం అంటే మరీనూ. మటన్ బిర్యానీ, చికెన్ బిర్యానీ, దమ్ బిర్యానీ..చివరికి ఎగ్ బిర్యానీని కూడా ఇష్టంగా తింటారు.

-మహా, హైదరాబాద్

### బంగారం ధరలు

| | |
|---|---|
| 24 క్యారెట్ | 77,620 |
| 22 క్యారెట్ | 71,150 |
| సిల్వర్ (కేజీ) | 92,000 |

### స్టాక్ మార్కెట్

| | |
|---|---|
| సెన్సెక్స్ ↗ | 81,690.63 |
| నిఫ్టీ ↗ | 24,680.05 |

### ఈరోజు చికెన్ ధరలు

1 కేజీ రిటైల్ ధర

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 170 | 210 | 220 |

హోల్ సేల్ ధర

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 190 | 230 | 250 |

### ఈరోజు గుడ్డు ధరలు

ఎన్ఈసీసీ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| ₹ 6.20 | 186 |

హోల్ సేల్ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| ₹ 6.20 | 186 |

రిటైల్ గుడ్డు ధర

| 1 పీస్ | ట్రే |
|---|---|
| ₹ 6.57 | 197.16 |

## అల్లు అర్జున్

# పొలిటికల్ తుఫాన్

### ప్రజా సేవపై..ఐకాన్ స్టార్ ఆసక్తి

ఇప్పటికే.. వందల మందికి గుప్తసాయాలు

చేసింది.. చెప్పకోని అల్లు అర్జున్

పుష్ప మూవీస్ తో దేశ వ్యాప్తంగా పెరిగిన ఇమేజ్..

పొలిటిక్స్ కు ఇది టైం కాదంటున్న వ్యూహకర్తలు

ప్రచారం నిజం కాదు.. బన్నీ టీమ్



“

మరో తెలుగు హీరో రాజకీయ రంగ ప్రవేశానికి సన్నాహాలు చేసుకుంటున్నారనే ప్రచారం తెలుగు రాజకీయాల్లోనే కాదు దేశ వ్యాప్తంగా చర్చకు దారి తీస్తోంది. ఇండియన్ బాక్సాఫీస్ పై అల్లు అర్జున్ పుష్ప2 వీరవిహారం చేస్తుండగా ఇప్పడీ పొలిటికల్ గాసిప్ చక్కర్లు కొడుతోంది. ఢిల్లీలో ఉన్న అల్లు అర్జున్ రాజకీయ వ్యూహకర్తలతో చర్చించినట్లు తెలుస్తోంది. లేటైనా అల్లు అర్జున్ పొలిటికల్ అరంగేట్రం పక్కా అని సన్నిహితులు అంటున్నారు.

-మహా, హైదరాబాద్

వివరాలు 2లో



## కేంద్రమంత్రులను కలిసిన సీఎం

- ఢిల్లీలో రేవంత్ బిజీ..బిజీ
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దృష్టికి కీలక సమస్యలు
- గడ్కరీ, ధర్మేంద్ర ప్రసాద్ లతో భేటీ

**ఢిల్లీ, మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం పలువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ పనులపై చర్చించారు. ముందుగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిశారు.

మిగతా 6లో

## ఛత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్

7గురు మావోయిస్టుల మృతి

- అమిత్ షా పర్యటనకు ముందు భారీ ఎన్ కౌంటర్
- మావోయిస్టుల ఏరివేతకు ఆపరేషన్
- ఏడాదిలో 220 మంది నక్సల్స్ మృతి

02



## ఈ నెల 31లోగా మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చు



- మేడ్చల్, రంగారెడ్డి అక్రమార్కుల చిట్టా విప్పుతాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వివరాలు 6లో



## బేడీలతో ఆసుపత్రికి రైతు

### ముఖ్యమంత్రి సీరియస్.. విచారణకు ఆదేశం

- లగచర్ల రైతుకు బేడీలపై కేటీఆర్ ఆగ్రహం
- సంగారెడ్డి జైలు జైలర్ సంజీవరెడ్డిపై సస్పెన్షన్ వేటు

**హైదరాబాద్, మహా:** వికారాబాద్ జిల్లా లగచర్ల దాడి కేసులో అరెస్టు అయి సంగారెడ్డి సెంట్రల్ జైల్లో ఉన్న రైతు హీర్యా నాయక్ ను చేతికి బేడీలతో ఆసుపత్రికి తీసుకు వెళ్లిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఈ ఘటనపై ఉన్నతాధికారుల ను సీఎం ఆరా తీశారు. రైతుకు బేడీలు వేసి తీసుకెళ్లాల్సినంత అవసరం ఏమొచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇది ప్రజా ప్రభుత్వమని ఇలాంటి చర్యలను సహించబోమని ముఖ్యమంత్రి హెచ్చరించారు. గత నెల 11న లగచర్లలో కలెక్టర్ పై దాడి కేసులో పులిచర్లకుంట తండాకు చెందిన ఈర్యానాయక్ రిమాండ్ ఖైదీగా సంగారెడ్డి జైల్లో ఉన్నారు.

మిగతా 4లో

## హైదరాబాద్ లో జాతీయ ఫుట్ బాల్ పోటీలు

- 14 నుండి సంతోష్ ట్రోఫీ

06

## ఇకపై బస్సుల్లో యూపీఐ చెల్లింపులు

### చేతిలో మొబైల్ ఉంటే చాలు

- ఫోన్ పే, గూగుల్ పే ద్వారా టిక్కెట్టు చెల్లింపులు
- తీరనున్న చిల్లర చింత
- ఆర్టీసీ కీలక నిర్ణయం
- హైదరాబాద్ లో ప్రయోగం విజయవంతం



02



## జమిలికి కేంద్ర కేబినెట్ ఆమోదం

- ఒకే దేశం.. ఒకే ఎన్నిక
- పార్లమెంట్ లో వేగంగా పరిణామాలు
- 2027లో దేశ వ్యాప్తంగా ఎన్నికలు
- ఈ సమావేశాల్లోనే అంతా క్లియర్

02

ANN తెలుగు

## అత్యుత్తమం హైదరాబాద్ బిర్యానీ



**హైదరాబాద్, మహా :** తెలుగువాళ్లు సహజంగానే భోజన ప్రియులు. నోరూరించే ఎలాంటి వంటకాలనైనా స్వాహా చేసేస్తారు. ఇక బిర్యానీ పేరెత్తితే దాన్ని రుచి చూడందే వదల్లేరు. మాంసాహారం అంటే మరీనూ. మటన్ బిర్యానీ, చికెన్ బిర్యానీ, దమ్ బిర్యానీ..చివరికి ఎగ్ బిర్యానీని కూడా ఇష్టంగా తింటారు. హైదరాబాద్‌కు వచ్చిన వాళ్లెవరూ ఇక్కడి బిర్యానీ టేస్ట్ చేయకుండా సిటీని వదిలి వెళ్లలేరు కూడా. హైదరాబాద్‌ను సందర్శించడానికి వచ్చిన పొరుగు రాష్ట్రాల వాళ్లు బిర్యానీని తినడాన్ని గొప్పగా చెప్పుకొనే సందర్భాలు చాలానే ఉన్నాయి. బిర్యానీ తయారీ విధానం, రెసిపీ, అందులో వినియోగించే మసాలా దినుసుల క్వాలిటీ వల్లే ఆ గొప్పదనం అబ్బింది. అలాంటి హైదరాబాద్ బిర్యానీ స్థాయి మరింత పెరిగింది. ఇంటర్నేషనల్ లెవెల్‌కు చేరింది. టేస్ట్ అట్లాస్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా ఎంపిక చేసిన వంద అత్యుత్తమ వంటకాల్లో ఈ బిర్యానీకి చోటు లభించింది. దీని స్థానం 31. మరో మూడు భారతీయ వంటకాలు కూడా ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాయి. క్రొయేషియాకు చెందిన సంస్థ టేస్ట్ అట్లాస్. క్రొయేషియన్ జర్నలిస్ట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్ మతీజా బబిక్ 2015లో దీన్ని నెలకొల్పారు. ట్రావెల్ ఎంథూసియాసిస్ట్స్, ఫుడీస్ కోసం ఇది పని చేస్తోంది. ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా వంద అత్యుత్తమ వంటకాలపై ఈ సంస్థ ఫుడీస్ నుంచి అభిప్రాయాలను సేకరించింది. 11,258 ఫుడ్ ఐటమ్స్‌పై మొత్తంగా 3,67,847 మంది నుంచి రేటింగ్స్ తీసుకుంది. దీన్ని క్రోడీకరించి 100 అత్యుత్తమ వంటకాల జాబితాను రూపొందించింది టేస్ట్ అట్లాస్. ఇందులో హైదరాబాద్ బిర్యానీకి 4.52 రేటింగ్ లభించింది. 31వ స్థానంలో నిలిచింది. ఇదే జాబితాలో మరో భారతీయ వంటకం ముర్గ్ మఖనీకి 29వ స్థానం లభించింది. తొలి 10 స్థానాల్లో లెచొనా, పిజ్జా నపొలెటానా, పికన్హా, రెక్టా, ఫనాయెంగ్ కర్రీ, అసడొ, కోకోర్ట్‌మె కెబాబి, రవొన్, కాగ్ కెబాబి, టిబ్స్ నిలిచాయి.

## అల్లు అర్జున్ పొలిటికల్ తుఫాన్



**హైదరాబాద్, మహా :** అల్లు అర్జున్. జాతీయ ఉత్తమ నటుడు. ట్రెండింగ్ ఇండియన్ మాస్ హీరో. పుష్ప 2తో ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులన్నీ బద్దలుకొట్టి ఖాన్‌లు, కపూర్ లను పక్కకు జరిపి నెంబర్ వన్ లో కూర్చున్న స్టార్. ఇపుడు అల్లు అర్జున్ పొలిటికల్ ఎంట్రీపై ఆసక్తికర చర్చ ప్రచారంలో ఉంది. అర్జున్ పాట్నా పర్యటన సందర్భంగా పుష్ప 2 ఈవెంట్ నిర్వహించారు. ఇది ఇండియాలోనే ఏ సినిమా వేడుక జరగని రీతిలో జరిగింది. దీనిని సింగిల్ గా, సింపుల్ గా హ్యాండిల్ చేసి అల్లు అర్జున్ ఔరా అనిపించుకున్నాడు. ఇటీవల కాలంలో అల్లు అర్జున్ కు క్రేజ్ ఎంత పెరిగిందో.. తనను తెలుగునాట, ముఖ్యంగా ఏపిలో టార్గెట్ చేసే వర్గం పెరిగింది. రాజకీయాలే కారణమని ఆయన మనసుకు తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఎప్పటికైనా పాలిటిక్స్ లోకి వచ్చి తానేంటో చూపాలన్న పట్టుదల కూడా పెరిగింది. దీంతో ఇటీవలఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పొలిటికల్ స్ట్రాటజిస్ట్ ప్రశాంత్ కిశోర్ ను కలిసినా, పాలిటిక్స్ ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది. సీరియస్ గా కాకున్నా.. తాను రాజకీయాల్లోకి వస్తే ఏం చేయాలి. వస్తే లాభమేంటి.. నష్టమేంటి? అన్న అంశాలపై ఆరా తీసినట్లు తెలిసింది. దీనికి దేశంలోని రాజకీయ పరిణామాలు, పరిస్థితులు వివరించి.. ప్రస్తుతం స్పేస్ లేదని, ఈ ఇమేజ్ కొనసాగిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు ప్రారంభించాలని సూచించినట్లు సమాచారం.

**పద్ధతిగా కొట్టడం అర్జున్ శైలి**

మెగా ఫ్యామిలీది ఒక స్టైల్ ది అల్లు అర్జున్ స్టైల్ వేరు. ఆయన దేనినైనా పద్ధతిగా కొడతాడు. తన కుటుంబంలో ఎవరూ సాధించని నేషనల్ అవార్డును సాధించి చూపాడు. ఐతే పాలిటిక్స్ కు ఇప్పుడే వద్దని.. కనీసం పదేళ్లు సోషల్ సర్వీస్ లో కొనసాగి ఆ తర్వాతే రాజకీయ ప్రకటన చేయాలని అల్లు అర్జున్ కు పీకే అలియాస్ ప్రశాంత్ కిషోర్ సూచించినట్టు సమాచారం. పీకేతో భేటీలో అల్లు అర్జున్, బన్నీ వాసు, ఓ బడా పారిశ్రామికవేత్త కుమారుడు పాల్గొన్నట్టు సమాచారం. ప్రశాంత్ కిశోర్ సూచనతో మామ చిరంజీవి స్టైల్ లో అతి త్వరలోనే అల్లు అర్జున్ బ్లడ్ బ్యాంక్ లాంటి సామాజిక కార్యక్రమాలతో జనాల ముందుకు రానున్నట్టు వార్తలు వస్తున్నాయి. ప్రజలకు దగ్గరయ్యేలా తరచుగా పలు కార్యక్రమాల్లో పాల్గొనాలని అల్లు అర్జున్ నిర్ణయించినట్టు సమాచారం. ఇక అల్లు అర్జున్ రీసెంట్ గా పుష్ప 2 సినిమాతో పలకరించారు. అంతేకాదు ఈ సినిమా అతి తక్కువ సమయంలో 6 రోజుల్లోనే రూ. వెయ్యి కోట్ల క్లబ్బులో ప్రవేశించి సంచలనం రేపుతోంది. అంతేకాదు బాలీవుడ్ లో కూడా పూటకో రికార్డు స్మాష్ చేస్తూ దూసుకుపోతుంది. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ రాజకీయాల్లో రావాలనే దీర్ఘకాలిక ప్రణాళిక ఉన్నట్లు తెలుస్తోంది. లేటైనా సరే.. రంగంలోకి దిగినే ఎన్టీఆర్ స్టైల్ లో స్టేట్ ను షేక్ చేసి పవర్ అందుకోవాలని అల్లు అర్జున్ ప్లాన్ గా ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా తమిళనాట విజయ్ కూడా పొలిటికల్ జర్నీ స్టార్ట్ చేశాడు. దీనిపై కూడా అధ్యయనం చేస్తున్నారు. పవన్, విజయ్ ల పొలిటికల్ జర్నీతో పాటు తెలుగునాట పరిస్థితులు కూడా తెలుసుకుని.. ఎంట్రీలోనే సక్సెస్ కొట్టేలా ఉంటేనే బరిలో దిగాలని భావిస్తున్నట్లు సమాచారం. రాజకీయాలకు అవసరమైన సామాజిక సమీకరణలు అర్జున్ కు ప్లస్ పాయింట్ కానున్నాయి.

### అల్లు ఆర్మీ స్పెషల్

అల్లు అర్జున్ ఇప్పుడు ఐకాన్ స్టార్ గా ప్యాన్ ఇండియా లెవల్లో ఎక్కడా తగ్గేదేలే అంటూ బాక్సాఫీస్ దగ్గర దూకుడు చూపిస్తున్నాడు. పుష్ప సిరీస్ సినిమాలతో జాతీయస్థాయిలో ఆయనకు మంచి గుర్తింపు దక్కింది. తెలుగులో ఈ స్థాయిని అందుకున్న అతికొద్ది యువ కథానాయకుల్లో ఆయన ఒకరు. ఆయనకు ఫ్యాన్ బేస్ కూడా ఎక్కువే. ఆయన పిలుపు అందుకుని ఆచరణలో పెట్టే అల్లు ఆర్మీనే ఉంది. భారీ ఇమేజ్ తో పవన్ కళ్యాణ్ ఇప్పటికే తెలుగు రాజకీయాల్లో సక్సెస్ అందుకున్నారు. ఇదే బాటలోనే అల్లు అర్జున్ కూడా వెళ్లాలనుకుంటున్నారని తెలుస్తోంది. దీనిపై పొలిటికల్ స్ట్రాటజిస్ట్ ప్రశాంత్ కిశోర్ ను కలిసినట్టు సమాచారం. ఒక్క పీకేనే కాకుండా కేకే, మరికొందరు ఇతర రాష్ట్రాల నిపుణులతోనూ అభిప్రాయాలు తీసుకున్నట్లు తెలిసింది. అర్జున్ కు అల్లు ఆర్మీ స్పెషల్. అందుకే తనకు ఫ్యాన్స్ అంటే పిచ్చి అని ప్రతీ సందర్భంలో చెబుతుంటారు. అయితే అభిమానం ఓట్ల రూపంలోకి మారడం అంత ఈజీ కాదు. తెలుగునాట చిరంజీవి, పవన్ కల్యాణ్ లే ఇందుకు నిదర్శనం.



## మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ దే తుది నిర్ణయం

**ఢిల్లీ:** మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలకు మల్లు భట్టి విక్రమార్క గురువారం ఢిల్లీలో అల్పాహారం ఇచ్చారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... తెలంగాణలో ప్రజాపాలన పట్ల 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. వందశాతం మంది ప్రభుత్వ పాలన పట్ల సంతోషంగా ఉంటారనుకోవడం లేదని చెప్పారు. ప్రజాస్వామ్యం అంటే ఎంతో కొంత వ్యతిరేకత ఉంటుందని చెప్పారు. హైడ్రాకు ధనిక, పేద అన్న తేడా లేదని స్పష్టం చేశారు. ఎవరు చెరువులను ఆక్రమించిన వారిపై హైడ్రా చర్యలు తీసుకుంటుందని తేల్చిచెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టబోతున్నామని తెలిపారు. రైతు భరోసాను సంక్రాంతి నుంచి అమలుచేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించామని అన్నారు. రైతులకు ఇచ్చే బోనస్‌లో రైతు భరోసా, రుణమాఫీ కన్నా ఎక్కువ లబ్ధి రైతులకు చేకూర్చుతుందని మల్లు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణ తల్లి గతంలో అధికారికంగా లేదని గుర్తుచేశారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరగాలన్న నిబంధన లేదని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీ రూల్స్ మార్చారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన అప్పులకు 11 నెలల్లో రూ.64 వేల కోట్ల అసలు వడ్డీ కట్టామని తెలిపారు. రాష్టం ఏర్పడే నాటికి ఏడాదికి రూ.6400 కోట్లు ఉంటే ఇప్పుడు ఏడాదికే రూ.64 వేల కోట్లు కట్టాల్సి వచ్చిందని మల్లు భట్టి విక్రమార్కతెలిపారు.

**ప్రచారంలో వెనుకపడ్డాం**

తమ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టింది అందుకే ప్రచారంలో వెనుకబడ్డామని భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్ల తర్వాత హాస్టళ్లకు ఇచ్చే డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. డిసెంబర్ 14 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్స్‌లో ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తామని ప్రకటించారు. కేసీఆర్ పాలన కంటే మెరుగైన పాలన తమ ప్రభుత్వంలో అందిస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ఇకపై బస్సుల్లో యూపీఐ చెల్లింపులు

**మహా :** ఆర్టీసీ బస్సులలో టికెట్ తీసుకోవాలంటే కొన్నిసార్లు చాలా ఇబ్బందులు తలెత్తుతాయి. టికెట్ కు సరిపడ చిల్లర లేక ప్రయాణీకులను దించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అంతేకాదు, ప్రయాణీకులు కండక్టర్లకు టికెట్ కోసం పెద్ద నోట్లు ఇచ్చిన సందర్భంలో రావాల్సిన మొత్తాన్ని చాలా మంది టికెట్ వెనుక రాసి, దిగేటప్పుడు తీసుకోమని చెప్తారు. కొన్నిసార్లు హడావిడిలో మార్చిపోయే అవకాశం ఉంటుంది. ఇకపై ఆ ఇబ్బందులకు చెక్ పడనుంది. ఆర్టీసీ బస్సులలో యుపిఐ పేమెంట్స్ ను యాక్సెప్ట్ చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వెల్లడించింది. చేతిలో మొబైల్ ఫోన్ ఉంటే చాలు ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం పేమెంట్ ద్వారా టికెట్ కు సరిపడా డబ్బులు చెల్లించే అవకాశం ఉంటుంది. తెలంగాణ ఆర్టీసీకి సంబంధించిన అన్ని బస్సులలో త్వరలో యుపిఐ పేమెంట్స్ అమలు చేయనున్నట్లు యాజమాన్యం ప్రకటించింది. చిల్లర కష్టాలను తీర్చడంతో పాటు డిజిటల్ పేమెంట్స్ ను పెంచే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

ఇక ప్రస్తుతం కండక్టర్లు ఉపయోగించే టిమ్ మెషీన్ల స్థానంలో ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టమ్ మెషీన్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు.

### హైదరాబాద్ లో పైలెట్ ప్రాజెక్ట్ సక్సెస్

బస్సులలో డిజిటల్ చెల్లింపులకు సంబంధించి ఆర్టీసీ యాజమాన్యం పైలెట్ ప్రాజెక్టు చేపట్టింది. ఇప్పటికే దిల్ సుఖ్ నగర్, బండ్లగూడ బస్ డిపోలలో మొదట అమలు చేసింది. ప్రయాణీకుల నుంచి మంచి స్పందన లభించింది. పైలెట్ ప్రాజెక్ట్ సూపర్ సక్సెస్ అయ్యింది. ఈ నేపథ్యంలో అన్ని ఆర్టీసీ బస్సుల్లో యుపిఐ, క్రెడిట్, డెబిట్ కార్డులు సహా ఇతర డిజిటల్ చెల్లింపులు అమలు చేయాని టిజిఎస్ ఆర్ టిసి మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆర్టీసీఅధికారులను ఆదేశించినట్లు తెలుస్తున్నది.

## బేడీలతో ఆసుపత్రికి రైతు


**హైదరాబాద్, మహా :** గుండెపోటుకు గురయిన లగచర్ల గిరిజన రైతు హీర్యా నాయక్‌కు బేడీలు వేయడం అమానవీయం, రేవంత్ క్రూర మనసత్వానికి నిదర్శనమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. జైలులో ఉన్న రైతు బిడ్డ హీర్యా నాయక్‌కు నిన్న గుండెల్లో నొప్పి వస్తే.. వైద్య సహాయం అందించడంలో ప్రభుత్వం అలసత్వం చూపిందని మండిపడ్డారు. ఈ వ్యవహారాన్ని కుటుంబసభ్యులకు చెప్పకుండా, బయటకు చెప్పకుండా దాచిపెట్టే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. ఆస్పత్రికి తరలించకుండా.. చికిత్స అందించకుండా అమానవీయంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జైలులో ఉన్న లగచర్ల రైతు హీర్యా నాయక్ గుండెపోటుకు గురవగా అతడిని బేడీలతోనే ఆస్పత్రికి తరలించడం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని ఖండిస్తూ హైదరాబాద్‌లోని నంది నగర్‌లో ఉన్న తన నివాసంలో కేటీఆర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. రేవంత్ రెడ్డి రైతులను మోసం చేస్తోందని.. బేడీలు వేసి అవమానించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా లగచర్ల రైతులకు తాము అండగా ఉంటామని ప్రకటించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**మహా :** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపుర్ జిల్లాలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో బస్తర్ రేంజ్‌లో ఉన్న నాలుగు జిల్లాల(నారాయణపూర్, దంతెవాడ, జగదల్‌పుర్, కొండగావ్) బలగాలు భారీ కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో మావోయిస్టులు, భద్రతా దళాలకు ఎదురుపడ్డారు. అనంతరం పోలీసులపైకి కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా దళాలు ఎదురుకాల్పులు జరిపాయి. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. కూంబింగ్‌లో డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి. సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా ఇప్పటివరకు యూనిఫాంలు ధరించిన ఏడుగురు గుర్తుతెలియని నక్సలైట్ల మృతదేహాలు స్వాధీనం చేసుకున్నట్లు బస్తర్ ఐజీ పీ సుందర్‌రాజ్ తెలిపారు. సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని చెప్పారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో మావోయిస్టుల కోసం ముమ్మర గాలింపు చేపట్టారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఈ ఎన్‌కౌంటర్‌పై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ స్పందించారు. యాంటీ నక్సల్ ఆపరేషన్‌లో ఏడుగురుని మావోయిస్టులను మట్టుబెట్టడంలో భద్రతా దళాలు విజయం సాధించాయన్నారు. "ముందస్తు సమాచారంతో ఈ రోజు ఈ చర్యలు తీసుకున్నాము. గత ఐదేళ్లలో 219 మంది నక్సలైట్లు చనిపోయారు. కానీ ఈ ఏడాది ఇప్పటివరకు 220మంది నక్సలైట్లు మృతిచెందారు." అని ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ తెలిపారు.

### అమిత్ షా పర్యటనకు ముందు భారీ ఎన్‌కౌంటర్

కేంద్ర హోం మంత్రి అమిత్ షా డిసెంబర్ 15న బస్తర్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టు దళం యాక్టివ్ అయ్యిందని పోలీసులకు సమాచారం అందింది. దీంతో అప్రమత్తమై పోలీసులు, బస్తర్ రేంజ్‌లోని నాలుగు జిల్లాల నుంచి దాదాపు వేయి మంది భద్రతా బలగాలను రంగంలోకి దింపారు. మావోయిస్టుల ఆచూకీ కోసం భారీ ఆపరేషన్ చేపట్టారు.



### ఇటీవల జరిగిన ప్రధాన నక్సలైట్ ఎన్‌కౌంటర్లు

**2024 అక్టోబర్ 4 :** ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో 38మంది మావోయిస్టులు హతమయ్యారు. ఒకేసారి ఇంత ఎక్కువ సంఖ్యలో మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో చనిపోవడం చరిత్రలో ఇదే మొదటిసారి.

**2024 జూలై 17 :** మహారాష్ట్రలోని గడ్చిరోలిలో దాదాపు ఆరు గంటలపాటు సాగిన ఎన్‌కౌంటర్‌లో 12మంది మావోయిస్టులు మృతిచెందారు. ఘటనాస్థలి నుంచి పోలీసులు అనేక ఆటోమేటిక్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు.

**2024 మే 10:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపుర్ జిల్లా పిడియా సమీపంలోని అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12మంది నక్సలైట్లు మరణించారు.

**2024 ఏప్రిల్ 16 :** ఛత్తీస్‌గఢ్ బస్తర్ రేంజ్ కంకేర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో దాదాపు 29మంది మావోయిస్టులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి.

## ట్రంప్ ఆహ్వానం



**మహా :** డొనాల్డ్ ట్రంప్ త్వరలో అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపట్టనుండగా అందుకు జోరుగా సన్నాహాలు జరుగుతున్నాయి. వచ్చేనెల 20న ఆయన పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్‌కు ఆహ్వానం పంపినట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయవర్గాల సమాచారాన్ని ఉటంకిస్తూ పలు అంతర్జాతీయ మీడియాల్లో కథనాలువెలువరించాయి. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైన నవంబర్ మొదట్లోనే జిన్పింగ్కు ఆహ్వానం పంపినట్లు పేర్కొన్నాయి. అయితే ట్రంప్ ఆహ్వాన్ని జిన్పింగ్ అంగీకరించారా లేదా అనే దానిపై స్పష్టత లేదు. ఈ ఆహ్వానంపై వాషింగ్టన్‌లోని చైనా రాయబార కార్యాలయం స్పందించలేదు. మరోవైపు ఇటీవల ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చైనా అధ్యక్షుడితో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని, ఈ మధ్యే తాము మాట్లాడుకున్నట్లు ట్రంప్ తెలిపారు. తాను బాధ్యతలు చేపట్టాక చైనా దిగుమతులపై 10శాతం సుంకం విధించనున్నట్లు ట్రంప్ పేర్కొనగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ దీటుగా స్పందించారు. చైనా అమెరికా మధ్య టారిఫ్, టెక్ యుద్ధాల్లో విజేతలు ఉండరని వ్యాఖ్యానించారు.

## జమిలికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం

**హైదరాబాద్, మహా :** ''వన్ నేషన్‌వన్ ఎలక్షన్ బిల్లు''కి గురువారం కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సమావేశాల్లోనే బిల్లుని పార్లమెంట్ ముందుకు తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇదిలా ఉంటే, డిసెంబర్ 1314 తేదీల్లో పార్లమెంట్ సమావేశాలకు తప్పకుండా హాజరుకావాలని బీజేపీ తన ఎంపీలకు ''త్రీ లైన్ విప్'' జారీ చేసింది. ఉభయసభల్లో ముఖ్యమైన చర్చలకు హాజరుకావాలని కోరింది. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో కేబినెట్ ''వన్ నేషన్‌వన్ ఎలక్షన్'' బిల్లుని ఆమోదించిన తర్వాత ఇది జరిగింది. మరోవైపు కాంగ్రెస్ కూడా తన ఎంపీలకు ''త్రీ లైన్ విప్'' జారీ చేసింది. డిసెంబర్ 1314 తేదీల్లో సభకు తప్పకుండా హాజరవ్వాలని కోరింది. ఈ రెండు రోజుల్లో భారత రాజ్యాంగంపై చర్చ జరగనుంది. డిసెంబర్ 1314న లోక్‌సభలో, డిసెంబర్ 1617 వరకు రాజ్యసభలో చర్చ ఉండనుంది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో చర్చ ప్రారంభించే అవకాశం ఉంది. లోక్‌సభలో బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పార్లమెంట్‌లోని ఉభయసభల్లో చర్చలో పాల్గొనే అవకాశం ఉంది. కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా రాజ్యసభలో సభానాయకుడిగా ఉండగా, రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో డిప్యూటీ లీడర్‌గా ఉన్నారు. డిసెంబర్ 14న లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చకు ప్రధాని నరేంద్రమోడీ సమాధానం ఇస్తారని విశ్వసనీయ సమాచారం. మరోవైపు ''వన్ నేషన్ వన్ ఎలక్షన్'' బిల్లుని ప్రవేశపెట్టే అవకాశం ఉందని చర్చ నడుస్తోంది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన సిఫారసుల్ని కేంద్రమంత్రి వర్గం ఆమోదించింది.





ఈ రోజు బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏక కాలంలో 100 రోజులు వ్యవధిలో పట్టణపంచాయతీ ఎన్నికలతో సహా రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు ఎన్నికలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కేబినెట్ ఆమోదం తర్వాత ఈ బిల్లుని పీఎం మోడీ ప్రశంసించారు. ఇది భారత ప్రజాస్వామ్యాన్ని పెంపొందించే దిశగా ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు.

## పబ్లిసిటీ కంటే రియాలిటీ కే ప్రాధాన్యం

**మహా :** కూటమి అధికారంలోకి వచ్చి ఆర్నెల్లయిన సందర్భంగా రాష్ట్ర విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఓ ప్రకటన విడుదల చేశారు. "రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయ్యింది. గత ఐదేళ్లలో ధ్వంసమైన రాష్ట్రం, అస్తవ్యస్తమైన వ్యవస్థలు, అప్పులు వారసత్వంగా వచ్చాయి. అయితే... సంక్షోభాలను అవకాశాలుగా తీసుకొని సంక్షేమంగా మలిచే చంద్రబాబు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్ర పునర్నిర్మాణం లక్ష్యంగా పనిచేస్తోంది. పిచ్చిపిచ్చి రంగులు ఉండవు... మా బొమ్మలు కనిపించవు... పబ్లిసిటీ కంటే రియాలిటీకే మా ప్రాధాన్యం. 'రాష్ట్రమే ఫస్ట్... ప్రజలే ఫైనల్' అనే నినాదం కూటమి ప్రభుత్వ విధానంగా అమలు చేస్తూ ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. అందరి సహకారంతో స్వర్ణాంధ్ర2047 విజన్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పయనింపజేస్తాం" అని నారా లోకేశ్ స్పష్టం చేశారు.

EDITORIAL ఎడిటోరియల్



# సురక్షితంగా భారతీయ రైలు ప్రయాణం



**అనిల్ కుమార్ ఖండేల్ వాల్**
(ఐఆర్ఎస్ఈ - 1987) రిటైర్డ్ ఎక్స్-అఫీషియో సెక్రటరీ, భారత ప్రభుత్వం

**భారతీయుల రైలు ప్రయాణం మునుపెన్నడూ లేనంత సురక్షితంగా మారింది. గత దశాబ్ద కాలంగా అమలు చేస్తున్న ఆలోచనాత్మక కార్యక్రమాలు గణనీయమైన ఫలితాలను ఇస్తున్నాయి. భారత్ కంటే ఎక్కువ మందిని రైల్వేల ద్వారా గమ్యస్థానాలకు చేర్చే సామర్థ్యం ఏ దేశానికీ లేదు. ఇది నిజంగా అభినందనీయమే. ఏటా లక్ష కోట్ల ప్యాసింజర్ కిలోమీటర్ల (పీకేఎం) దూరంతో, 685 కోట్ల మంది ప్రయాణీకులను గమ్యస్థానాలకు రైల్వేలు చేరవేస్తున్నాయి. ఈ ఘనత అసమానమైనది. మనకంటే రైల్వే వ్యవస్థ విస్తృతి, జనాభా ఎక్కువగా ఉన్న పొరుగు దేశం చైనాలో కూడా భారతీయ రైల్వేల్లో ప్రయాణించేవారితో పోలిస్తే సగం మంది (300 కోట్ల) మాత్రమే ప్రయాణిస్తున్నారు.**

భారతీయుల రైలు ప్రయాణం మునుపెన్నడూ లేనంత సురక్షితంగా మారింది. గత దశాబ్ద కాలంగా అమలు చేస్తున్న ఆలోచనాత్మక కార్యక్రమాలు గణనీయమైన ఫలితాలను ఇస్తున్నాయి. భారత్ కంటే ఎక్కువ మందిని రైల్వేల ద్వారా గమ్యస్థానాలకు చేర్చే సామర్థ్యం ఏ దేశానికీ లేదు. ఇది నిజంగా అభినందనీయమే. ఏటా లక్ష కోట్ల ప్యాసింజర్ కిలోమీటర్ల (పీకేఎం) దూరంతో, 685 కోట్ల మంది ప్రయాణీకులను గమ్యస్థానాలకు రైల్వేలు చేరవేస్తున్నాయి. ఈ ఘనత అసమానమైనది. మనకంటే రైల్వే వ్యవస్థ విస్తృతి, జనాభా ఎక్కువగా ఉన్న పొరుగు దేశం చైనాలో కూడా భారతీయ రైల్వేల్లో ప్రయాణించేవారితో పోలిస్తే సగం మంది (300 కోట్ల) మాత్రమే ప్రయాణిస్తున్నారు. రైలు ప్రమాదాల సంఖ్య 200001లో 473 ఉండగా 202324 నాటికి 40కి తగ్గింది. భద్రతా ప్రమాణాలు ఎంత మెరుగయ్యాయో చెప్పడానికి ఇదే నిదర్శనం. ట్రాకులను మెరుగుపరచడం, మానవరహిత లెవెల్ క్రాసింగ్‌లను తొలగించడం, వంతెనల సామర్థ్యాన్ని క్రమం తప్పకుండా పరీక్షించడం, స్టేషన్లను డిజిటలైజ్ చేయడం లాంటి వాటిపై దృష్టి సారించి చేపట్టిన చర్యల కారణంగా ఈ పురోగతి సాధ్యమైంది. ప్రయాణీకుల సంఖ్యను, రైలు పట్టాల పొడవును పరిగణనలోనికి తీసుకున్నప్పుడు ఈ విజయాలు మరింత గొప్పగా అనిపిస్తాయి. రోజుకి సగటున రెండు కోట్ల మంది ప్రజలు 70,000 రూట్ కిలోమీటర్ల (ఆర్‌కేఎం) దూరం ప్రయాణిస్తున్నారు. రద్దీ ఎక్కువగా ఉండే సీజన్ లో ఈ సంఖ్య రోజుకి 3 కోట్లకు చేరుకుంటుంది. ఇది మరో ప్రపంచ రికార్డు. దేశం తన జనాభాలో సుమారు 2 శాతం మందిని రైల్వేల ద్వారా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తోంది. ఇది చైనాలో 0.58 శాతం కాగా అమెరికాలో 0.09 శాతంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఎన్ని పటిష్ట భద్రతా చర్యలు చేపడుతున్నప్పటికీ రైలు ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. రైలు ప్రయాణాలు ఆరంభమైననాటి నుంచి ఆదర్శవంతమైనదిగా భావిస్తున్న సున్నా ప్రమాదాల స్థాయిని ఇప్పటి వరకు ఏ పెద్ద వ్యవస్థా సాధించలేకపోయింది. భారతీయ రైల్వే వ్యవస్థ (ఐఆర్)లో నాలుగో వంతు మాత్రమే ఉండే ఆస్ట్రేలియా రైల్వేల్లో 2022 - 23 ఆర్థిక సంవత్సరంలో రైలు పట్టాలు తప్పిన సంఘటనలు 52 జరిగాయి. ఇదే సమయంలో అమెరికా రైల్వేల్లో పట్టాలు తప్పిన ప్రమాదాలు 1,300 జరిగాయి. అమెరికా రైల్వేలు భారతీయ రైల్వే వ్యవస్థ కంటే రెండు రెట్లు ఎక్కువగా 2,60,000 ట్రాక్ కిలోమీటర్లు (టీకేఎం) ఉన్నాయి. 2,00,000 టీకేఎం ఉన్న యూరోపియన్ యూనియన్ వ్యవస్థలోనూ (ఐఆర్ కంటే 1.5 రెట్లు ఎక్కువ) 2022 ఏడాదికి 1568 ప్రమాదాలు జరిగాయి. సహదేశాల మాదిరిగానే ఐఆర్‌లోనూ పట్టాలు తప్పిన సంఘటనలు జరిగాయి. కానీ అవి 202223 వ్యవధిలో స్వల్ప సంఖ్యలో 137గా ఉన్నాయి. ఏళ్ల తరబడి మూల ధన వ్యయం ఆశించిన స్థాయి కంటే తక్కువగా ఉండటం, అధికార దుర్వినియోగం, రాజకీయాలు, అవినీతి తదితరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే ఈ లెక్కలు ఐఆర్ అద్భుత భద్రతా పనితీరుకు నిదర్శనం. దశాబ్దాల తరబడి సాగుతున్న ఇలాంటి అనైతిక కార్యకలాపాల వల్ల ఏర్పడిన మకిలిని ఒకటి లేదా రెండు పర్యాయాల పాటు గొప్ప ప్రభుత్వాలు నడిచినంత మాత్రాన తుడిచేయలేం. ఇతర దేశాల్లో సరకు రవాణా, ప్యాసింజర్ రైళ్ల కోసం వేర్వేరు ట్రాకులను ఉపయోగిస్తుంటే ఐఆర్ మాత్రం మిశ్రమ ట్రాఫిక్ పద్ధతిని వినియోగిస్తోంది. అంటే భారత్ లో జరిగే ఏ ప్రమాదం విషయంలోనూ రైల్వే ప్రయాణీకుల భద్రతతో ఏమాత్రం రాజీ పడట్లేదు అన్న విషయం అర్థమవుతుంది. ప్రమాదాలు జరగడానికి ప్రధాన కారణాన్ని తక్షణమే పరిష్కరించి, పట్టాలు తప్పని రైల్వే వ్యవస్థను రూపొందించడం అత్యంత ప్రాధాన్య అంశం. ఇది మానవ జోక్యాన్ని తగ్గించి వ్యవస్థపై నమ్మకాన్ని పెంచేలా సాంకేతికపరమైన చొరవను తీసుకుంటుంది. ప్రయాణీకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తూ.. భద్రతకు సంబంధించిన ప్రాజెక్టులపై 202324లో లక్ష కోట్ల రూపాయల కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టారు. ఈ ఆర్థిక సంవత్సరంలో అంతకంటే ఎక్కువ ఖర్చు చేయడానికి ప్రణాళికలు ఉన్నాయి. అంటే రైళ్లు, బ్రిడ్జిలు, ట్రాకులు, సిగ్నలింగ్ వ్యవస్థల నిర్వహణ మెరుగుపరచడంతో పాటు.. ట్రాకులకు చేరువలో రోడ్డు భద్రతను పెంచేందుకు ఓవర్, అండర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టవచ్చు. రైలు భద్రతకు ప్రామాణికంగా మిలియన్ ట్రైన్ కిలోమీటర్లకు అయ్యే ప్రమాదాల సంఖ్య (ఏపీఎంటీకే)ను పరిగణిస్తారు. ఇది 200001 నాటికి 0.65గా ఉంటే 202324 నాటికి 0.03 శాతానికి తగ్గింది. అత్యాధునిక ట్రాక్ నిర్వహణా యంత్రాలు, పునరుద్ధరణ యంత్రాలను ఉపయోగించి పట్టాలను మెరుగుపరచడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి. పట్టాల్లో లోపాలను గుర్తించే సామర్థ్యాన్ని మెరుగుపరచడం, రైలు వెల్డింగ్ వైఫల్యాల నియంత్రణ, మానవ తప్పిదాలను తగ్గించడానికి సాంకేతికతను వినియోగించడం సహా అదనపు చర్యలు చేపడుతున్నారు. ఈ ఫలితాలను కొనసాగించడానికి, మరింత మెరుగుపరచడానికి, మరిన్ని సాంకేతిక పొద్ధతులను అనుసరించడం, అనుకున్న లక్ష్యాలను సాధించే విధంగా శిక్షణను ఇవ్వడం వంటి మిశ్రమ విధానాన్ని అవలంబిస్తున్నారు. ట్రాక్ నిర్వహణను మెరుగుపరిచే ఆధునిక ట్రాకు నిర్వహణా యంత్రాలు 201314లో 700 ఉంటే ఈ ఏడాది అవి 1,667కు పెరిగాయి. రైల్వే ఆస్తుల పరిరక్షణ విషయంలో మొత్తం అంతటా రైల్ గ్రైండింగ్ విధానాన్ని అమలుచేస్తున్నారు. విధ్వంసానికి పాల్పడటం, ట్రాకులను ట్యాంపరింగ్ చేయడం, ట్రాకులపై ప్రమాదాలను కలిగించే వస్తువులను ఉంచడం లాంటి రైల్వే కార్యకలాపాలకు తీవ్రమైన ప్రమాదం కలిగించే సమస్యలను ఆపేందుకు, అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు నిరంతర ట్రాక్ పెట్రోలింగ్ చేపడుతున్నారు. పొగమంచు అధికంగా ఉండే, వెలుతురు సరిగ్గా లేని ప్రాంతాల్లో లోకోపైలట్లు సురక్షితంగా రైలు నడిపేందుకు వీలుగా జీపీఎస్ ఆధారిత ఫాగ్ పాస్ పరికరాల వినియోగాన్ని పెంచారు. ఈ పరికరాలు 201415లో కేవలం 90 ఉంటే.. ప్రస్తుతం 21,742 ఉపయోగిస్తున్నారు. పైలెట్ ను నిరంతరం అప్రమత్తంగా ఉంచే విజిలెన్స్ కంట్రోల్ డివైజ్ (వీసీడీ) లు అన్ని లోకోమోటివ్ లలో అమర్చారు. వీటి సంఖ్య 201314 నాటికి 10,000 లోపు ఉంటే ఇప్పుడు అవి 16,021కి చేరుకున్నాయి. బ్రాడ్ గేజ్ మార్గాల్లో ఉన్న 6,637 స్టేషన్లలో 99శాతానికి పైగా స్టేషన్లలో ప్యానెల్ ఇంటర్ లాకింగ్, రూట్ రిలే ఇంటర్ లాకింగ్, ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ తదితర అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేశారు. వీటికి అదనంగా లోకోపైలట్లు తమ డ్రైవింగ్ నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడానికి, ప్రమాదాలు ఎదురైన సమయంలో సరైన రీతిలో స్పందించేందుకు సిమ్యులేటర్ ఆధారిత శిక్షణ (క్షేత్ర అనుకరణ అనుభవం)ను అందిస్తున్నారు. అలాగే అనుభవజ్ఞులైన సిబ్బందికి అగ్నిమాపక శిక్షణ ఇస్తున్నారు. 202324లో మొత్తం 6 లక్షల మంది రైల్వే ఉద్యోగులు వివిధ రకాల శిక్షణ తీసుకున్నారు. . భారతీయ రైల్వేలు ప్రయాణీకుల భద్రతకే పరిమితం కాకుండా వన్య ప్రాణులు, పశువులను కూడా పరిరక్షించేందుకు చర్యలు చేపట్టాయి. దీనికోసం 202425లో ట్రాకుల వెంట 6,433 కి.మీ.ల ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆగస్టు 2024 నాటికి 1,396కిమీ మేర ఫెన్సింగ్ పూర్తి చేశారు. ఈ మార్గాల్లో రైళ్లు పశువులను ఢీకొనే ఘటనలు తగ్గాయి. ప్రమాదాలకు గురి కాని ఫీచర్లున్న సురక్షితమైన లింక్ హాఫ్ మన్ - బుష్ ఎల్‌హెచ్‌బీ బోగీలుగా మారుస్తున్నారు. ఈ రకమైన కోచ్‌లు ప్రమాదాలు జరిగినప్పుడు పట్టాలు తప్పే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఫలితంగా ప్రయాణీకులకు ప్రమాదాలు జరక్కుండా ఉంటుంది. గంటకు 160 కి.మీ. వేగంతో సురక్షితంగా ప్రయాణించేందుకు ఈ ఎల్‌హెచ్‌బీ కోచులు తయారు చేశారు. వీటి తయారీ క్రమంగా పెరుగుతూ వస్తోంది. 201314లో 2,467 కోచ్ లు తయారుచేయగా 202324 నాటికి ఇవి రెట్టింపు సంఖ్యలో 4,977 కు పెరిగాయి. ఈ కార్యక్రమ ప్రశంసనీయమే అయినప్పటికీ ప్రయాణాలను సురక్షితంగా మార్చేందుకు చేపట్టాల్సిన చర్యల్లో ప్రభుత్వం ఏమాత్రం అలసత్వం ప్రదర్శించకూడదు. ఇప్పటికే భారతీయ రైల్వేలు అత్యంత సురక్షిత రవాణా వ్యవస్థగా గుర్తింపు పొందాయి. భవిష్యత్తులో రైలు ప్రయాణం మరింత సురక్షితంగా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

**ఈ ఆర్థిక సంవత్సరంలో అంతకంటే ఎక్కువ ఖర్చు చేయడానికి ప్రణాళికలు ఉన్నాయి. అంటే రైళ్లు, బ్రిడ్జిలు, ట్రాకులు, సిగ్నలింగ్ వ్యవస్థల నిర్వహణ మెరగుపరచడంతో పాటు.. ట్రాకులకు చేరువలో రోడ్డు భద్రతను పెంచేందుకు ఓవర్, అండర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టవచ్చు. రైలు భద్రతకు ప్రామాణికంగా మిలియన్ ట్రైన్ కిలోమీటర్లకు అయ్యే ప్రమాదాల సంఖ్య (ఏపీఎంటీకే)ను పరిగణిస్తారు. ఇది 2000-01 నాటికి 0.65గా ఉంటే 2023-24 నాటికి 0.03 శాతానికి తగ్గింది. అత్యాధునిక ట్రాక్ నిర్వహణా యంత్రాలు, పునరుద్ధరణ యంత్రాలను ఉపయోగించి పట్టాలను మెరుగుపరచడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి. పట్టాల్లో లోపాలను గుర్తించే సామర్థ్యాన్ని మెరుగుపరచడం, రైలు వెల్డింగ్ వైఫల్యాల నియంత్రణ, మానవ తప్పిదాలను తగ్గించడానికి సాంకేతికతను వినియోగించడం సహా అదనపు చర్యలు చేపడుతున్నారు. ఈ ఫలితాలను కొనసాగించడానికి, మరింత మెరుగుపరచడానికి, మరిన్ని సాంకేతిక పొద్ధతులను అనుసరించడం, అనుకున్న లక్ష్యాలను సాధించే విధంగా శిక్షణను ఇవ్వడం వంటి మిశ్రమ విధానాన్ని అవలంబిస్తున్నారు.**

**రచనలకు ఆహ్వానం**
ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
editor@mahaadaily.com | whatsapp- 7436939999

# అల్లంతో అద్భుతాలు



**భారతీయుల వంటకాల్లో అల్లం పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆహార వంటకాల్లో అల్లంను వాడుతుంటారు. టీలో కూడా అల్లంను తీసుకుంటారు. ఇవే కాకుండా పలు సందర్భాల్లో అల్లంను తమ ఆహారంలో భాగం చేసుకుంటారు. అల్లం వాడకం వల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.**

**మహా :** భారతీయుల వంటకాల్లో అల్లం పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆహార వంటకాల్లో అల్లంను వాడుతుంటారు. టీలో కూడా అల్లంను తీసుకుంటారు. ఇవే కాకుండా పలు సందర్భాల్లో అల్లంను తమ ఆహారంలో భాగం చేసుకుంటారు. అల్లం వాడకం వల్ల ఎన్నో ప్రజనాలు కలుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇందుకు సంబంధించి పలువురు నిపుణులు పేర్కొన్న వివరాలు ప్రకారం.. 'అల్లంను తీసుకుంటే చాలా ప్రయోజనాలు కలుగుతాయి. ఇది ఒక ఔషధంలా పనిచేస్తుంది. అల్లంలో ఎన్నో పోషకాలు, ఔషధ గుణాలు దాగి ఉంటాయి. వికారం సమస్యలతో బాధపడుతున్నవారికి ఎంతో శ్రేయష్కారం. బరువు తగ్గించడంలో అల్లం కీలకంగా పనిచేస్తుంది. అల్లంను రెగ్యులర్ గా తీసుకుంటే బరువు తగ్గే అవకాశముంది. మధుమేహం సమస్యకు సైతం చెక్ పెడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించేందుకు ఎంతోగానో ఉపయోగపడుతుంది. నరాల పనితీరును మెరుగుపరుస్తుంది. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలోనూ కీలకంగా పనిచేస్తుంది. అదేవిధంగా అల్లంలో ఉండే ఎంజైమ్ లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. దీంతో పొట్ట సమస్యలు కానీ, గ్యాస్ సమస్యలు, మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. దీనితో పాటు అల్లంలో సీ విటమిన్ పుష్కలంగా ఉన్నందున ఇది రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. వ్యాధులతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతుంది. అల్లంలో యాంటీఆక్సిడెంట్లు ఉన్నందున అల్జీమర్స్ వంటి మానసిక రోగాలు రావు. ఒత్తిడిని తగ్గించడంతోపాటు మానిసికంగా మెరుగ్గా ఉంటారు. ముఖ్యంగా అల్లం నోటిని ఆరోగ్యంగా ఉంచుతుంది. చిరునవ్వును కూడా ప్రకాశవంతం చేస్తుంది. నోటి వాసనలు రాకుండా చేస్తుంది. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది' అని వారు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో అల్లంను క్రమం తప్పకుండా ప్రతిరోజూ తీసుకోవాలని సూచిస్తున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్



**అదిలాబాద్, మహా:** ప్రభుత్వ మార్గదర్శకాలు పాటిస్తూ ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరగాలని జిల్లా కలెక్టర్ రాజర్షీ షా ఆదేశించారు. పట్టణంలోని చిలుకూరి లక్ష్మి నగర్ కాలనీ, చాందా టీ, భీమ్సరి గ్రామాలలోఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్ లైన్ లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఆయన స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, నివాస స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్ లో వివరాలు నమోదు చేయించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది, రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు, ఆన్ లైన్ లో ఎన్ని వివరాలను అప్లోడ్ చేశారని అధికారులను కలెక్టర్ అడిగి, వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్ లైన్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ధి చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ సివియన్ రాజు, ప్రత్యేక అధికారి పద్మభూషణ్, ఎంపీడీఓ, సర్వేయర్లు తదితరులు ఉన్నారు.

## బేలలో పూలాజీబాబా 20వ వార్షికోత్సవం



**ఆదిలాబాద్, మహా:** బేల మండలం జునోని గ్రామంలో పరమహంస సద్గురు పూలాజీబాబా ధ్యాన మందిరం 20వ వార్షికోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా గ్రామంలో ప్రధాన వీధుల గుండా బాబా పల్లకితో శోభ యాత్ర నిర్వహించారు. భక్తి పాటలు భజన కీర్తనలతో గ్రామం మార్మోగిపోయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిద్దేశ్వర్ సంస్థాన్ పాట్నాపూర్ అధ్యక్షుడు కేశవ్ ఇంగులే మాట్లాడుతూ.. ఈ అనంత విశ్వంలో మనం, మనలో విశ్వం దాగి ఉంది కాబట్టి దీనిని మనము ఈశ్వర రూపము అంటున్నామని పేర్కొన్నారు. ఎపుడైతే ధర్మానికి నష్టం జరుగుతుందో అప్పుడు సమాజంలో అజ్ఞానాంధకారం వ్యాపిస్తుందన్నారు. ధర్మాన్నిమనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందన్నారు. ఈ సమాజంలో అన్నింటికన్నా గొప్పది రక్తదానమని, రక్తదానంతో ఎందరో మంది బాధితులను కాపాడుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ధ్యాన కేంద్రం అధ్యక్షుడు గుర్నులే సురేష్, వామన్ ఇంగులె, మాజీ సర్పంచ్ వాడయ్ వివేక్, దీపక్ షిండే, మురళిదర్, సంతోష్, రితేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివంగత ఎస్సై కుటుంబానికి స్నేహితుల సాయం



**ములుగు, మహా:** ఇటీవల మృతిచెందిన వాజేడు ఎస్సై హరీష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన స్నేహితులు అండగా నిలిచారు. 2020 ఎస్సై బ్యాచ్ కు చెందిన హరీష్ ములుగు జిల్లా వాజేడు ఎస్సైగా సేవలు అందిస్తున్న క్రమంలో వ్యక్తిగత కారణాల చేత ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అయితే హరీష్ బ్యాచ్ కు చెందిన తోటి ఎస్సైల మిత్ర బృందం గురువారం భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండలంలోని వెంకటేశ్వర్లపల్లిలో హరీష్ తల్లిదండ్రులను కలిసి పరామర్శించారు. తల్లిదండ్రుల పేరిట రూ.16.15 లక్షల ఎఫ్డీ చేసి పత్రాలను అందించారు. పోలీసు శాఖలో స్నేహితుడు హరీష్ సేవలు వెలకట్టలేనివని, భౌతికంగా తమ నుంచి దూరమైనా జ్ఞాపకాలను మాత్రం తమ మదిలో పదిలంగా ఉన్నాయన్నారు. తల్లిదండ్రులు ధైర్యంగా ఉండాలని, కన్నకొడుకు దూరం అయినా కూడా తాము మీ కొడుకులమేనని, ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. దశదిన కార్యక్రమానికి హాజరై దివంగత ఎస్సై హరీష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

### బేడ బుడగ జంగాల జిల్లా సహాయ కార్యదర్శి శ్రీపాటీ నాగరాజు

**బోనకల్, డిసెంబర్ 12, మహా:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇస్తూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును వెంటనే అమలు చేయాలని మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన బేడ,బుడగ జంగాల జిల్లా సహాయ కార్యదర్శి శ్రీ పాటి నాగరాజు డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఎస్సి ఉప వర్గీకరణ పై వివరణాత్మక అధ్యయనం కోసం ఏర్పాటు చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా బహిరంగ విచారణ కార్యక్రమంలో నాగరాజు పాల్గొని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ షమీమ్ అక్తర్ సమక్షంలో,బేడ బుడగ జంగాల జిల్లా అధ్యక్షులు పి సహదేవరాజు, వ్యవస్థాపక అధ్యక్షులు కళ్లెం సీతయ్య ఇతర జిల్లా కమిటీ సభ్యులతో పాటు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీపాటి నాగరాజు మాట్లాడుతూ ఎస్సి ఉప కులం అయిన బేడ బుడగ జంగాలు సంచార జీవనం గడుపుతున్నారని,రిజర్వేషన్లు ఉమ్మడిగా ఉన్నందువలన తమకు విద్య, ఉద్యోగ రాజకీయ,అన్యాయం జరుగుతుందని, ఉప కులాల రిజర్వేషన్ అమలు చేయడం ద్వారా, వెనుకబడిన వర్గమైన బేడ బుడగ జంగాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని తెలిపారు.సుప్రీంకోర్టు ఉత్తర్వులను వెంటనే రాష్ట్రంలో అమలపరిచేందుకు చొరవ తీసుకోవాలని కోరారు.

# గ్రూప్- 2 పరీక్షలను విజయవంతం చేయాలి

- జిల్లాలో 2195 మంది కోసం 9 పరీక్షా కేంద్రాలు
- కలెక్టర్ దివాకర టీఎస్



**ములుగు, మహా:** టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో డిసెంబర్ 15, 16తేదీల్లో జరుగనున్న గ్రూప్ 2 పరీక్షలను సమిష్ఠిగా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. ములుగు జిల్లాలో 2195మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానుండగా అందుకుగాను 9 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గురువారం ములుగు కలెక్టరేట్ లో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై రీజినల్ కోఆర్డినేటర్స్, పోలీస్ నోడల్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్, డీవో, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, జాయింట్ రూట్ ఆఫీసర్స్ కు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నామని, 15న ఉదయం జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్, మధ్యాహ్నం హిస్టరీ, పొలిటి అండ్ సొసైటీ, డిసెంబర్ 16న ఎకానమీ అండ్ డెవలప్మెంట్, మధ్యాహ్నం తెలంగాణ మూవ్మెంట్ అండ్ స్టేట్ ఫార్మేషన్ పరీక్షలు జరుగనున్నాయన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. జిరాక్స్ సెంటర్లను మూసివేయించాలని, ట్రాఫిక్ సమస్యలు రాకుండా చూడాలని పోలీసులకు సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సదానందం, ఆర్ సి మల్లేశం, ఏఆర్ సి బాలయ్య, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, తదితరులు పాల్గొన్నారు.

**అన్ని స్కూళ్లలో నూతన డైట్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలి : కలెక్టర్**

జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్, కేజీబీవీ పాఠశాలల్లో ఈనెల 14న నిర్వహించనున్న డైట్ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో గురుకుల హాస్టల్ విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాల పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 84వసతి గృహాల్లో నూతన డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం గురుకుల హాస్టల్ విద్యార్థులకు 40శాతం డైట్ చార్జీలను పెంచిందన్నారు. అదేవిధంగా 16ఏళ్ల తర్వాత ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలను 200శాతం పెంచిందని పేర్కొన్నారు. గురుకుల విద్యార్థుల కోసం పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు. భోజనం క్వాలిటీ, క్వాన్టిటి పాటించాలని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మీ సేవలో 9 రకాల నూతన సర్వీసులు ప్రారంభం



**ములుగు, మహా:** మీసేవా సర్వీసు ద్వారా జిల్లాలోని ప్రజలందరికీ నూతనంగా 9రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయని, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ కోరారు. గురువారం ములుగులోని పలు మీ సేవా కేంద్రాల్లో వినియోగదారులకు నూతన సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈడీఎం దేవేందర్ మాట్లాడుతూ.. కొత్తగా రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి 6 రకాల సర్వీసులు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుంచి 2రకాల సర్వీసులు, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, సీనియర్ సిటిజెన్ డిపార్ట్మెంట్ నుంచి ఒక సర్వీసు అందుబాటులోకి వచ్చాయన్నారు. గ్యాప్ సర్టిఫికేట్, నేమ్ చేంజ్ అఫ్ సిటిజెన్, లోకల్ క్యాండిడేట్ సర్టిఫికేట్, మైనారిటీ సర్టిఫికేట్, ఆదాయం, కులం సర్టిఫికేట్ పునః జారీ, క్రీమీలేయర్, నాన్‌క్రీమీ లేయర్ సర్టిఫికేట్, సీనియర్ సిటిజెన్ మెయిన్టనేన్సు మోనిటరింగ్ సిస్టం అప్లికేషన్, వన్యప్రాణులచే చంపబడిన మానవ, పశువులకు పరిహారానికి అప్లికేషన్, టింబర్ డిపో ఫ్రెష్, రెన్యువల్ కు అప్లికేషన్ సేవలను అందించనున్నారన్నారు. మీసేవా కేంద్రాల నిర్వాహకులు ఎటువంటి తప్పులు లేకుండా అప్లికేషన్ చేయాలని సూచించారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య



**ఖమ్మం సిటి, డిసెంబరు 12, మహా.** తెలంగాణ సాధించిన ఉద్యమకారులందరికి ఆరు హామీలలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులందరికీ ఇళ్ల జాగాను ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు ప్రయత్నం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఖమ్మం నగర స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ 60 ఏళ్ల ఆకాంక్ష పదహారేండ్ల నిర్మాణాత్మక పోరాటం ఆరేండ్లు వెల్లువలా అనేకమంది ఉద్యమకారులు తమ జీవితాలను ఉపాధిని ఉద్యోగాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రం కోసం సబండ వర్గాలు పెద్ద ఎత్తున ఉద్యమించయాని ప్రజల ఉద్యమ ఫలితంగా ఉద్యమకారుల త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణలో గత ప్రభుత్వ ఉద్యమకారులు విస్మరించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ ని చేయాలని కోరారు ఎన్నో ఆకాంక్షలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారని కాంగ్రెస్ విధానాల వల్ల ప్రజల్లో కాంగ్రెస్పై విశ్వాసం కోల్పోతుందని ఆయన సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ నాయకులు శిరోమణి మంగతాయి శోభ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## ఆదివాసీలకు దుప్పట్లు పంపిణీ



**ఆదిలాబాద్, మహా:** ఆదివాసీలు విద్యకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. ప్రతి ఒక్కరూ గంజాయి నిర్మూలనపై పోలీసులకు సహకరించాలన్నారు. మారుమూల ఆదివాసీ గిరిజన ప్రజలు, పోలీసులకు మధ్య సత్సంబంధాలు మెరుగుపరచాలనే ఆలోచనతో నార్నూరు మండలంలోని కరత్వాడ గ్రామంలో ఉచిత దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు ఉట్నూర్ సబ్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్లకు ఆదివాసీ గిరిజనులు డప్పువాయిద్యాల నడుమ సాంప్రదాయబద్ధంగా వారికి సాదరంగా స్వాగతం పలికారు. కొమురం భీమ్ విగ్రహం వద్ద నివాళ్లర్పించిన అనంతరం వాలీబాల్ క్రీడను అతిథులు ప్రారంభించారు. తదుపరి దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ఆదివాసీ ప్రజలు చదువుకు ప్రాధాన్యతనిచ్చి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలను సాధించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువత ముఖ్యంగా మాదకద్రవ్యాల వ్యసనాల బారిన పడకుండా చదువుపై దృష్టి సారించి తమ కుటుంబాల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. రైతులు దళారుల మాయమాటలు నమ్మి మోసపోకుండా గంజాయి పండించడం, సేవించడం, అమ్మడం లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. యువత వ్యసనాల బారినపడి తమ భవిష్యత్తును కోల్పోకుండా వాటికి దూరంగా ఉండాలన్నారు. ప్రజలు పంట పొలాలలో అక్రమంగా కరెంటు తీగలను ఏర్పాటు చేయడం వలన ప్రాణ నష్టం సంభవిస్తోందన్నారు. దుప్పట్ల కొనుగోలుకు సహకరించిన అగర్వాల్ సమాజ్ ట్రస్ట్ హైదరాబాద్ వారికి ప్రత్యేక అభినందనలు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా సైబర్ క్రైమ్ డీఎస్పీ హసీబుల్లా ప్రస్తుతం సైబర్ క్రైమ్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్, అసిస్టెంట్ కలెక్టర్ అభిజ్ఞన్, డీఎస్పీలు సీహెచ్ నాగేందర్, జిల్లా సార్ మేడి మేస్రం దుర్గు పటేల్, సీఐలు రహీం పాషా, మొగిలి, ఇంద్రవెల్లి ఎస్ఐ సునీల్, ఆదివాసీ నాయకులు, ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పటిష్ట బందోబస్తు

### - జిల్లా ఎస్పీ గౌష్ ఆలం



**ఆదిలాబాద్, మహా:** జిల్లాలో డిసెంబర్ 15, 16 తేదీలలో జరిగే గ్రూప్2 పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 భారతీయ నాగరిక్ సురక్షా సంహిత యాక్ట్ 2023 తో పాటు 144 సెక్షన్ అమలులో ఉంటాయని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా కేంద్రాల వద్ద డిసెంబర్ 15 ఉదయం 6 గంటల నుంచి డిసెంబర్ 16 సాయంత్రం 6 వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని, పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదని, ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను పటిష్టపరిచి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

# ఈ వారం గజగజ

**టెంపరేచర్లు 3 నుంచి 5 డిగ్రీలు దాకా పడిపోయే అవకాశం**

**ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్**



**హైదరాబాద్, మహా :** రాష్ట్రంలో రాబోయే వారం రోజుల్లో చలి తీవ్రత పెరగనుందని వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 3 నుంచి 5 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. రాబోయే నాలుగు రోజుల పాటు ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ను జారీ చేయగా సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలకు ఎల్లో అలర్ట్ ను ఇచ్చింది. మిగతా జిల్లాల్లో సాధారణం కన్నా కొంచెం ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపింది. తెల్లవారుజాము నుంచి ఉదయం వరకు పొగమంచు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని పేర్కొంది. హైదరాబాద్ సిటీలో రెండు రోజులు మబ్బు పట్టి ఉంటుందని, వేళల్లో పొగమంచు కురుస్తుందని తెలిపింది. టెంపరేచర్లు తక్కువగా రికార్డయ్యే జిల్లాల్లో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. చలి నుంచి రక్షించుకునే దుస్తులు వేసుకోవాలని చెబుతున్నారు. మరోవైపు మంగళవారం రాత్రి ఆదిలాబాద్ లో అత్యల్పంగా 8.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. గత ఏడాది ఇదే రోజు 11.2 డిగ్రీల టెంపరేచర్ నమోదవగా.. ఆసిఫాబాద్ జిల్లాలో 9.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. అంతకుముందు ఏడాది ఇదే రోజు అక్కడ 10.5 డిగ్రీల టెంపరేచర్ నమోదైంది. నిర్మల్ జిల్లాలో 11.5, జగిత్యాల జిల్లాలో 12.3, సంగారెడ్డిలో 13, పెద్దపల్లిలో 13.1, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో 13.2, కామారెడ్డిలో 13.3, భూపాలపల్లిలో 13.4 డిగ్రీల మేర టెంపరేచర్లు నమోదయ్యాయి. హైదరాబాద్ లో అత్యల్పంగా మౌలాలిలో 14.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

## బోథ్‌లో అక్రమంగా ఇసుక రవాణా

**ఆదిలాబాద్, మహా:** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీని బోథ్ పోలీసులు పట్టుకొని స్టేషన్ కు తరలించారు. దీనికి సంబంధించి మైనింగ్ అధికారులకు సమాచారం అందించారు. బోథ్ మండలం వ్యాప్తంగా విచ్చలవిడిగా ఇసుక దందా కొనసాగుతుంది. ఇసుకాసురులు యాథేచ్చగా జీరో దందా చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. గతంలో మైనింగ్ అధికారులు స్వయంగా తనిఖీలు నిర్వహించిన సందర్భంగా దొంగదారిలో తప్పించుకుపోయిన సందర్భాలున్నాయి. ఇసుక అక్రమవాణాను కట్టడి చేయాలని గ్రామస్తులతోపాటు పలువురు కోరుతున్నారు.

## హైకోర్టు ఆగ్రహం




**హైదరాబాద్, మహా :** అక్రమ నిర్మాణాలకు ముందుగా అనుమతులిచ్చి, ఆ తర్వాత కొన్నేళ్లకు కూల్చివేత నోటీసులిచ్చే అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశాలు జారీ చేస్తే కాని సరిగా విధులు నిర్వహించరని హైకోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. నష్టపరిహారం కూడా సదరు అధికారుల నుంచే వసూలు చేసేలా ఉత్తర్వులు జారీ చేయాల్సిన స్థితి వస్తుందని హెచ్చరించింది. అధికారుల ఆస్తులు జప్తు చేస్తే అప్పుడు తెలిసి వస్తుందని పేర్కొంది. అక్రమ నిర్మాణాల కూల్చివేత సమయంలో సర్కార్ పరిహారం చెల్లించాల్సిన అవసరం లేదని, అధికారుల తప్పులకు ప్రజాధనం వెచ్చించడం సరికాదని అభిప్రాయపడింది. నిర్మాణం అక్రమమైనప్పుడు ఆ నిర్మాణం చేపట్టడానికి ఎలా అనుమతులు ఇస్తున్నారని ప్రశ్నించింది. అవకతవకలకు పాల్పడి అనుమతులిచ్చి.. నిర్మాణం పూర్తయిన తర్వాత చెరువులు, బఫర్ జోన్, ఎఫ్టీఎల్ అంటూ కూల్చివేతలకు పాల్పడుతున్నారని మండిపడింది.

## ప్రభుత్వ కళాశాల పూర్వ విద్యార్థుల వితరణ



**సత్తుపల్లి, డిసెంబర్12:మహా.** స్థానిక శ్రీ బండి శోభనాచలం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 1972 లో ఇంటర్మీడియట్ చదివిన పూర్వ విద్యార్థులు 52 సంవత్సరాల తరవాత ఇటీవల ఆత్మీయ సమ్మేళనము నిర్వహించారు. ఆ కళాశాలకు బుధవారం రూ. 11,000 విలువగల ప్రింటర్ ను వితరణగా అందజేశారు.

కార్యక్రమంలో ప్రిన్సిపాల్ , అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు బొబ్బిలి ఆదాము, కొత్తూరు ప్రభాకర రావు, అలీ, మేడా కేశవరావు, సత్యనారాయణ ,రెడ్డి రఘుపతిరెడ్డి, భాస్కరరెడ్డి, పుల్లారెడ్డి, సుందరయ్య, కిశోరేకుమార్రెడ్డి , అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఈ నెల 31లోగా మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చు

**హైదరాబాద్, మహా :** ఈ నెల 31వ తేదీలోగా మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈరోజు ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ... ప్రతిపక్ష నేతగా కేసీఆర్ సభకు వస్తారని భావిస్తున్నానన్నారు. 80 వేల పుస్తకాలు చదివిన నేతగా సభకు వచ్చి సూచనలు, సలహాలు ఇవ్వాలని సూచించారు. మేడ్చల్, రంగారెడ్డి అక్రమార్కుల చిట్టాను త్వరలో విప్పుతామని హెచ్చరించారు. లగచర్ల కేసులో అరెస్టై జైల్లో ఉన్న రైతును ఆసుపత్రికి తీసుకెళ్లే సమయంలో బేడీలు వేయడం సరికాదని మంత్రి అభిప్రాయపడ్డారు. అదానీ విషయంలో ఇక వివాదం వద్దని... ఆయన ఇచ్చిన రూ.100 కోట్లను తమ ప్రభుత్వం వెనక్కి ఇచ్చిందని స్పష్టం చేశారు. హాస్టళ్లకు పెండింగ్ బిల్లులను ఈ నెల 31వ తేదీ లోగా విడుదల చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఉక్కు కర్మాగారం గురించి ఎందుకు మాట్లాడటం లేదో చెప్పాలన్నారు.

## అసెంబ్లీలో ప్రజలకు సంబంధించిన అంశాలు చర్చకు రావాలి: పొన్నం

అసెంబ్లీలో ప్రజలకు సంబంధించిన అంశాలు చర్చకు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రతి సభ్యుడు సభ విలువను కాపాడాలని, ప్రజాస్వామ్యయుతంగా చర్చకు రావాలన్నారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం వేదికగా రెండు రోజుల పాటు జరిగిన ప్రజాప్రతినిధుల శిక్షణా తరగతులు ముగిశాయి. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ... ఈరోజుతో శిక్షణా తరగతులు ముగిశాయన్నారు. తెలంగాణ మూడో శాసన సభకు ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు శాసనసభా వ్యవహారాల శాఖ రెండు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించిందన్నారు. శాసనసభ, మండలిలో సమర్థవంతంగా ప్రజల అంశాలు చర్చకు రావాలన్నారు. ప్రజల కోసం ఏం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వాలు ఏర్పడ్డాయో అది నెరవేరే విధంగా సభ్యులంతా సభా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య విలువలకు శాసనసభ వేదిక అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# జమిలి ఎన్నికల బిల్లు.. క్రూరమైన చర్య

**మహా :** జమిలి ఎన్నికల విధానం ప్రాంతీయ పార్టీల గొంతును అణిచివేస్తుందని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జమిలి ఎన్నికలు భారత సమాఖ్య వ్యవస్థకు విఘాతం కలిగిస్తాయని తెలిపారు. ఈ బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదించడం క్రూరమైన చర్య అంటూ ధ్వజమెత్తారు. భారత ప్రజాస్వామ్యంపై జరుగుతున్న ఈ దాడిని ప్రజలందరూ ఖండించాలంటూ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ''జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లును కేంద్ర కేబినెట్ పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు ఆమోదించింది. ఇది ప్రజాస్వామ్యానికే విరుద్ధం. ఈ నిర్ణయం దేశంలో ప్రాంతీయ పార్టీల గొంతును అణిచివేసేలా ఉంది. మనమందరమూ దీన్ని ప్రతిఘటించాలి'' అంటూ స్టాలిన్ పేర్కొన్నారు.



ఇదిలాఉండగా.. గురువారం ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గ మీటింగ్‌లో జమిలి ఎన్నికల బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే. మరోవైపు డిసెంబర్ 13, 14 తేదీల్లో తప్పనిసరిగా సభకు హాజరుకావాలని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ ఎంపీలకు ఆదేశాలు జారీ చేశాయి.

# నలుగురు కలెక్టర్లకు తెలంగాణ హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్, మహా :** తెలంగాణ రైతుల ఆత్మహత్యల విషయంపై గత ఏడాది హైకోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం నలుగురు కలెక్టర్లకు తెలంగాణ హైకోర్టు నోటీసులు త్వం కోర్టుకు తెలిపింది. అయితే అవి ఇప్పటివరకు రైతు కుటుంబాలకు అందలేదు. ప్రభుత్వ అధికారులు ఈ అంశం ఇంకాపరిశీలనలోనేఉందనిచెబుతున్నారు. 4నెలల్లోచెల్లిస్తామనిచెప్పినఅధికారులుఏడాదిదాటినాపట్టించుకోలేదు.
**నలుగురు కలెక్టర్లకు..** దీంతో ఏడాది దాటినా బాధితులకు పరిహారం అందకపోవడంపై కొండల్ రెడ్డి అనే వ్యక్తి కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హై కోర్టు గురువారం నలుగురు తెలంగాణ కలెక్టర్లకు నోటీసులను జారీ చేసింది. యాదాద్రి భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, జనగాం, ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లకు నోటీసులు జారీ చేసింది. కోర్టు ధిక్కరణ కింద ఈ పిటిషన్‌ను ఎందుకు స్వీకరించకూడదో చెప్పాలని కోర్టు నోటీసులో ప్రశ్నించింది. తమకు కలెక్టర్లు వెంటనే జవాబులు ఇవ్వాలని ఆదేశించింది

# నాణ్యమైన ధాన్యం వేగవంతంగా కొనుగోలు చేయాలి

**పాలేరు, డిసెంబర్ 12,** మహా.కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను పరిశీలించి తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కూసుమంచి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలోని రిజిస్టర్ లను పరిశీలించిన కలెక్టర్, ఎంత ధాన్యం వచ్చింది, ధాన్యం నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారా, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలింపు, ధాన్యం కొనుగోలు వివరాలు ట్యాబ్ ఎంట్రీ తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ, ఎంత దిగుబడి వచ్చింది, ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోలు ఎలా జరుగుతుంది? వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తేమ శాతం రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని, మిల్లుల దగ్గర ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు. సన్న రకం ధాన్యం క్వింటాలుకు 500 రూపాయల బోనస్ వస్తుందని అన్నారు. రైతులు వరి కాకుండా ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ పంటలో ఎటువంటి లేబర్ ఖర్చు ఉండదని, వాతావరణ సమస్యలు ఉండవని, ఎకరానికి లక్ష కంటే అధికంగా ఆదాయం వస్తుందని, దీనిపై అధికారులతో అవగాహన సమావేశం నిర్వహిస్తామని రైతులు పాల్గొని ఆయిల్ పామ్ సాగు చేయాలని కలెక్టర్ కోరారు. కూసుమంచి గ్రామంలో వరద సహాయం క్రింద పోయిన పొలాలకు పరిహారం అందలేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పరిశీలించి సమస్య పరిష్కరిస్తామని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# దరఖాస్తులన్నీ శాస్త్రీయ అధ్యయనం చేస్తాం

**ఖమ్మం, డిసెంబర్ 12, మహా.** షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై స్వీకరించిన దరఖాస్తులన్నింటిని క్రోడీకరించి దానిపై నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని రాష్ట్ర ఎస్సి ఏక సభ్య కమిషన్ చైర్మన్ డా. షమీమ్ అక్తర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై అధ్యయనం నిమిత్తం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్సి కులాలు, కుల సంఘాలు, వ్యక్తులతో బహిరంగ విచారణ నిర్వహించారు.పలువురు షెడ్యూల్ కులాల సంఘాలు, వ్యక్తులు షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై దరఖాస్తులను కమీషన్ కు సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, బహిరంగ విచారణలో స్వీకరించిన దరఖాస్తులు, అభిప్రాయాలు అన్నింటిని శాస్త్రీయంగా అధ్యయనం చేసి నివేదిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. దరఖాస్తు సమర్పించే వారందరూ ఎలాంటి ఆటంకం లేకుండా స్వేచ్ఛగా సమర్పించాలని కోరారు. వీటన్నింటిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తామని అన్నారు. ఇదివరకు రంగారెడ్డి, నల్గొండ తదితర జిల్లాలలో బహిరంగ విచారణ నిర్వహించడం జరిగిందని, జిల్లాల సందర్శన సందర్భంగా దరఖాస్తు సమర్పించలేకపోయిన వారు హైదరాబాద్ లో నేరుగా కమిషన్‌కు వారి అభిప్రాయాలను తెలియజేయవచ్చని అన్నారు. షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణ పై నిర్వహించిన బహిరంగ విచారణలో 450 మంది వ్యక్తిగతంగా, కుల సంఘాల పరంగా దరఖాస్తులు సమర్పించారు. అనంతరం చైర్మన్ ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామంలోని ఎస్సి కాలనీ ని సందర్శించి, అక్కడి ప్రజల స్థితిగతులను పరిశీలించారు. ఉపాధికి చేపడుతున్న పనుల గురించి, ప్రభుత్వం నుండి పొందుతున్న సహాయం గురించి, పిల్లల చదువు గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలను బాగా చదివించాలని, చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం కలుగుతుందని చైర్మన్ తెలిపారు. అంతకుముందు ఎస్సి వర్గీకరణ పై బహిరంగ విచారణ నిమిత్తం జిల్లాకు వచ్చిన ఎస్సి ఏక సభ్య కమిషన్ చైర్మన్ డా. షమీమ్ అక్తర్ కు ఎన్ఎస్పీ అతిథి గృహం వద్ద జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ అదనపు డైరెక్టర్ శ్రీధర్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఎస్సి సంక్షేమ అధికారులు కె. సత్యనారాయణ, అనసూయ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఎస్సి కార్పొరేషన్ ఇడిలు నవీన్ బాబు, ఉపేందర్ రావు, రాష్ట్ర కార్యాలయం సూపరింటిండెంట్ సజ్జన్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులను కలిసిన సీఎం

- ఆర్ఆర్ఆర్ సాంకేతిక, ఆర్థిక అనుమతులు ఇప్పించండి
- హైదరాబాద్-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ మంజూరు చేయండి
- హైదరాబాద్-విజయవాడ ఆరు వరుసల విస్తరణ డీపీఆర్ ఆమోదించండి
- జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



**ఢిల్లీ:** రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి (159 కి.మీ.) అవసరమైన సాంకేతిక, ఆర్థికపరమైన అనుమతులు వెంటనే ఇవ్వాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి గడ్కరీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం రాత్రి సమావేశమయ్యారు. 2017లోనే ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగాన్ని 161ఏఏ జాతీయ రహదారిగా ప్రకటించారని సీఎం గుర్తు చేశారు. ఇప్పటికే ఈ రహదారి నిర్మాణానికి అవసరమయ్యే భూమిలో 94 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం సేకరించిందని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. దక్షిణ కాశీగా గుర్తింపు పొందిన శ్రీశైలంను హైదరాబాద్‌తో అనుసంధానించే ఎన్.హెచ్ 765లో 125 కిలోమీటర్ల దూరం జాతీయ రహదారుల ప్రమాణాలతో ఉందని, మిగిలిన 62 కిలోమీటర్లు ఆమ్రాబాద్ అటవీ ప్రాంతంలో ఉందని తెలిపారు. అటవీ, పర్యావరణ శాఖ నిబంధనల ఫలితంగా ఆ మేరకు రహదారి అభివృద్ధికి ఆటంకంగా ఉందని, కేవలం పగటి వేళలో మాత్రమే రాకపోకలు సాగించాల్సి వస్తోందని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఆమ్రాబాద్ అటవీ ప్రాంతంలో నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని, ఇందుకు 2024 25 బడ్జెట్లో నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీకి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తే హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా మధ్య 45 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్య నగరాలైన హైదరాబాద్‌విజయవాడ (ఎన్.హెచ్65) రహదారిని 6 వరుసలుగా విస్తరించే పనుల డీపీఆర్‌ను త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి గడ్కరీని కోరారు. ఈ రహదారి విస్తరణ పనుల పూర్తయితే ప్రమాదాలకు అడ్డుకట్ట వేసి ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన వారమవుతామని చెప్పారు. తెలంగాణలోని రెండో పెద్ద నగరమైన వరంగల్ దక్షిణ భాగం బైపాస్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రి గడ్కరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణఛత్తీస్‌గఢ్‌ను అనుసంధానించే ఎన్‌హెచ్63 (16) వరంగల్, హన్మకొండ నగరాల మధ్యగా వెళుతోందని.. ఈ రహదారిని నగరం వెలుపల నుంచి నాలుగు చోట్ల కలుపుతూ బైపాస్ మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పర్వత్ మాల ప్రాజెక్ట్ లో యాదాద్రి దేవాలయం, నల్గొండ పట్టణంలోని హనుమాన్ కొండ, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వద్ద రోప్ వే లను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. గోదావరి, కృష్ణా నదులపై గిరిజనులు అత్యధికంగా ప్రాంతాల్లో.. ప్రజా రవాణాకు ఇబ్బందిగా ఉన్న 10 చోట్ల పాంటూన్ బ్రిడ్జిలు మంజూరు చేయాలని, నల్గొండ జిల్లాల్లో ఎన్.హెచ్65 పక్కన 67 ఎకరాల ప్రభుత్వ భూమిలో ట్రాన్స్ పోర్ట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, రామసహాయం రఘురాం రెడ్డి, సురేశ్ షెట్కార్, మల్లు రవి, కడియం కావ్య, ఎం. అనిల్ కుమార్ యాదవ్, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి ఉన్నారు.

# రూ.1.63 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టుల పూర్తికి సహకరించండి

**ఢిల్లీ:** తెలంగాణ రాష్ట్రంలో వివిధ రకాల అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇచ్చేందుకు కృషి చేయాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్), హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2 తోపాటు హైదరాబాద్, వరంగల్‌ల్లో సీవరేజీ, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్లాన్... సింగరేణి సంస్థకు బొగ్గు గనుల కేటాయింపు సహా పలు అంశాలపై కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి చర్చించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం కలిశారు. ఈ సందర్భంగా మొత్త రూ.1,63,559.31 కోట్ల విలువైన ప్రాజెక్టుల విషయంలో కేంద్రం నుంచి కావల్సిన చేయూతపై కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి చర్చించారు. ఆర్ఆర్ఆర్ నిర్మిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2022లోనే ప్రకటించిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం భూ సేకరణను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని.. త్రైపాక్షిక ఒప్పందం పూర్తయినా ఇప్పటి వరకు ఎన్‌హెచ్ఏఐ అనుమతి ఇవ్వలేదని తెలిపారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగానికి ఇంకా అనుమతి ఇవ్వని విషయాన్ని కేంద్ర మంత్రికి సీఎం గుర్తు చేశారు. ఆర్ఆర్ఆర్‌తో పాటు రేడియల్ రోడ్లు పూర్తయితే ఫార్మా పరిశ్రమలతో పాటు ఇండస్ట్రియల్ హబ్ లు, లాజిస్టిక్ పార్క్స్, రిక్రియేషన్ పార్కులు వంటివి అభివృద్ధి అవుతాయని సీఎం అన్నారు. ఆర్ఆర్ఆర్ రెండు వైపులా పూర్తికి ఈ రహదారికి సంబంధించి వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న అనుమతులన్నీ ఇప్పించేందుకు కృషి చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మొత్తం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.34,367.62 కోట్లు అని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఓఆర్ఆర్ ఆర్ఆర్ఆర్‌ల అనుసంధానానికి రేడియల్ రోడ్లు నిర్మించాలని సంకల్పించామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 10 గ్రీన్‌ఫీల్డ్ రోడ్లతో పాటు ఓఆర్ఆర్ అనుసంధానించే మెట్రో కారిడార్ రేడియల్ రోడ్లకు రూ.45 వేల కోట్లు వ్యయమవుతాయని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు.

* మెట్రో ఫేజ్ 2లో భాగంగా నాగోల్ నుంచి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, రాయదుర్గం నుంచి కోకాపేట్ నియోపొలిస్, ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట, మియాపూర్-పటాన్ చెరు, ఎల్‌బీ నగర్-హయత్ నగర్ మధ్య మొత్తం 76.4 కి.మీల నిర్మించనున్న మెట్రో రైలు నిర్మాణానికి రూ.24,269 కోట్ల వ్యయమవుతుందని అంచనా వేసినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా 50: 50 వాటాతో మెట్రో ఫేజ్‌ను 2 చేపట్టేందుకు సహకరించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

* మూసీరివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టనున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ పరిధిలోని 222.27 ఎకరాల భూమి రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను ఇప్పటికే కోరిన విషయాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఆ భూముల బదలాయింపుతో పాటు గాంధీ సరోవర్ నిర్మాణం, మూసీ సీవరేజీ ప్రాజెక్టులు, 11 హెరిటేజ్ వంతెనల నిర్మాణంతో పాటు ఇతర పనులకు రూ.14,100 కోట్లు వ్యయమవుతాయని అంచనా వేశామని, నిధుల మంజూరుతో పాటు అనుమతులకు సహకరించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

* మూసీ పునరుజ్జీవంలో భాగంగా గోదావరి నీటిని మూసీకి తరలించేందుకు, గోదావరి నుంచి నగరానికి 15 టీఎంసీలను హైదరాబాద్ తాగు నీరు అవసరాలకు తరలించేందుకు రూ.7,440 కోట్లతో ప్రణాళికలు రూపొందించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఆ మొత్తం విడుదలకు సహకరించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

* హైదరాబాద్ నగరంతో పాటు సమీప 27 మున్సిపాలిటీల్లో 7,444 కి.మీ.మేర సీవరేజీ నెట్‌వర్క్ పనులకు రూ.17,212.69 కోట్లతో సమగ్ర సీవరేజీ మాస్టర్ ప్లాన్ రూపొందించామని, అమృత్ 2 లేదా ప్రత్యేక ప్రాజెక్టు కింద దానిని చేపట్టేందుకు సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. అలాగే తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్ లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్లాన్‌ను రూపకల్పన చేశామని, రూ.4,170 కోట్ల వ్యయమయ్యే ఈ ప్లాన్‌ను అమృత్ 2 లేదా ప్రత్యేక పథకం కింద చేపట్టాలని సీఎం కోరారు.

* కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి సంస్థ అయిన సింగరేణి ప్రత్యక్షంగా 43 వేల మందికి, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి కల్పించడంతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లోని థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రాలకు బొగ్గు సరఫరా చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. దీర్ఘకాలం పాటు సింగరేణి సంస్థ మనుగడ కొనసాగించేందుకు గానూ గోదావరి లోయ పరిధిలోని బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి కేటాయించాలని
కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

* సెమీకండక్టర్ల ప్రాజెక్టులకు హైదరాబాద్ అనువుగా ఉందని, నిపుణులైన కార్మికులు,
మౌలిక వసతుల అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధను పరిగణనలోకి తీసుకొని తెలంగాణను సెమీకండక్టర్ మిషన్ లో చేర్చాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టులకు అనుమతులు, నిధుల విడుదలతో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు..
ముఖ్యమంత్రి వెంట ఎంపీలు సురేశ్ షెట్కార్, బలరాం నాయక్, రఘురాంరెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎం. అనిల్ కుమార్ యాదవ్, జి. వంశీకృష్ణ, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి ఉన్నారు.

# కేంద్రీయ విద్యాలయాలు కేటాయించండి

**ఢిల్లీ :** తెలంగాణకు కేంద్రీయ విద్యాలయాలు కేటాయించాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఇటీవల రాష్ట్రానికి ఏడు నవోదయ విద్యాలయాలు కేటాయించినందుకు కేంద్ర మంత్రికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో రాష్ట్రానికి ఒక్క కేంద్రీయ విద్యాలయం కూడా కేటాయించలేదని, కేంద్రీయ విద్యాలయాలతో పాటు నవోదయ పాఠశాలలు లేని జిల్లాలకు వాటిని కేటాయించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. డీమ్డ్ యూనివర్సిటీల ప్రకటనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి తప్పనిసరి అని, కానీ ఇటీవల కేంద్ర ప్రభుత్వ అనుమతితోనే డీమ్డ్ యూనివర్సిటీలను గుర్తిస్తోందని సీఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. డీమ్డ్ యూనివర్సిటీ గుర్తింపునకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఓసీ తీసుకునేలా చూడాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు.

## ఇదీ జరిగింది

కేంద్ర గనుల శాఖ మంత్రి...
జి. కిషన్ రెడ్డితో ...
భేటీ అయ్యామని ,

రీజినల్ రింగ్ రోడ్
మొత్తానికి...
కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు .
రేడియల్ రోడ్లు, మెట్రో ఫేజ్ - 2
,మూసీ రివర్ ఫ్రంట్ కు కేంద్ర సహాయం,

మూసీ - గోదావరి ...
నదుల అనుసంధానం...
హైదరాబాద్ సీవరేజీ మాస్టర్ ప్లాన్...వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి చేయూత,
సింగరేణికి గనుల
కేటాయింపు చేయాలని
కోరడం జరిగిందని సీఎం
తెలిపారు .

ఈ భేటీలో...
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ...
లోక్ సభ సభ్యులు
పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలి

**ఖమ్మం, డిసెంబర్ 12, మహా.** జిల్లాలో గర్భస్థ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి, గర్భస్థ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం అమలుపై జిల్లా మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అబార్షన్లు ఎక్కడ జరుగుచున్నాయో చూసి, ఫిర్యాదులు నమోదు చేసుకొని అన్ని శాఖల సహకారంతో చర్యలు తీసుకోవాలని అన్నారు. నెలకొకసారి తనిఖీలకు తగిన ప్రణాళిక తయారు చేసి కార్యాచరణ చేయాలని తెలిపారు. కేసులు ఎక్కువగా ఎక్కడ నమోదు అవుతున్నాయో దృష్టి పెట్టి అక్కడ ఆడ పిల్లల రక్షణ (సేవ్ ది గర్ల్ చైల్డ్) పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అన్నారు. రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, బస్ స్టేషన్, మునిసిపల్ కార్పొరేషన్ తదితర జనసమ్మర్ద ప్రదేశాలలో హోర్డింగ్స్ పెట్టాలని, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, కార్యాలయాల్లో నందు పోస్టర్స్, కరపత్రాలు ప్రదర్శించి అవగాహన కల్పించాలని అన్నారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా అధికారులు ప్రజలకు భేటీ బచావో, భేటీ పడావో పై అవగాహన పెంచి, ఆడపిల్ల పుట్టిన తల్లికి మహిళ శిశు సంక్షేమ శాఖ ద్వారా గిఫ్ట్, స్వీట్ బాక్స్ లు పంచి వారిని ప్రోత్సహించాలని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, చట్టాన్ని అతిక్రమించి లింగ నిర్ధారణ పరీక్షలు జరిపి, అబార్షన్ జరిపితే చట్ట ప్రకారం వారిపై చర్యలు తీవ్రంగా ఉంటాయని అన్నారు. మన



జిల్లాలో కాకుండా పక్క జిల్లాల నుండి ఆర్ఎంపి లు ఇక్కడ అబార్షన్ చేయిస్తున్నారని వారికి డాక్టర్లు సహకరించి, తగిన కమీషనలు ఇస్తూ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని వాటిని అరికట్టి, తగిన అవగాహన కల్పించి ఆడపిల్లను రక్షించాలని అన్నారు. మండలంలో, గ్రామాల్లో, అన్ని శాఖ ల సమావేశాలలో సేవ్ ద గర్ల్ చైల్డ్ గురించి మాట్లాడాలని అన్నారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, సెక్రటరీ లీగల్ సెల్ కె వి. చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ, లీగల్ సర్వీస్ సెల్ ద్వారా గ్రామ స్థాయిలో అవగాహన కల్పించేందుకు కృషి చేయనున్నట్లు, ఆడపిల్ల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, డిసి హెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్, ప్రోగ్రాం అధికారులు డా. చందునాయక్, డా. వెంకటరమణ, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిపివో విష్ణువందన, ఐఎంఏ ప్రెసిడెంట్ డా. నారాయణ రావు, ఫోగ్ససి డా. రహేనా బేగం, డెమో సాంబశివరెడ్డి, జాగృతి ఎన్జిఓ కుముదిని తదితరులు పాల్గొన్నారు.





Flyover and Underpass at Film Nagar Jn

# హెచ్ సిటీ.. కొత్త ప్లాన్.. కొత్త స్కీం

**హైదరాబాద్ రూపురేఖలు మార్చే ప్లాన్**

**రూ.6వేల కోట్లతో సీఎం రేవంత్ స్పెషల్ ఫోకస్**

**ఇక ట్రాఫిక్ ఫ్రీ.. సిటీగా చేసే సంకల్పం**

**హెచ్ సిటీ. ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్న ఫ్యూచర్ సిటీకి కొత్త పేరు కాదు. దాని తర్వాత వచ్చే సిటీ కూడా కాదు. ఇపుడు ఉన్న సిటీని ప్రజలకు సౌకర్యవంతంగా మార్చే కొత్త స్కీం. భాగ్యనగరాన్ని, దేశంలోనే అత్యంత సురక్షిత నగరంగా ఉన్న హైదరాబాద్ ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు లేకుండా ప్రయాణం సుగమం చేసే ప్రాజెక్టు. రూ.6వేల కోట్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో చేపట్టిన ఈ ప్రాజెక్టు కథాకమామిషు ఏంటో తెలుసుకోండి.**
**మహా స్పెషల్ గా..**

హైదరాబాద్ నగరంలో ఇక ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. ఎటువంటి ఇబ్బందులు లేకుండా వాహనదారులు గమ్యం చేరిపోనున్నారు. ఇటు పాదచారులు కూడా ఏ సమస్య లేకుండా ముందుకు వెళ్లొచ్చు. ఈ ప్రాజెక్టు పూర్తయితే సిటీలో ఎక్కడా ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవు. వరద సమస్య అసలే ఉండదు. హైదరాబాద్ వాసుల జీవితం మరింత సులభతరం కానున్నది. రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్ నగరాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలను తయారు చేస్తుంది. అందులో భాగంగా హెచ్ సిటీ పేరుతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనుంది. ఇందుకు సంబంధించిన పనులకు అనుమతులకు రాష్ట్ర ప్రభుత్వంఓకే చెప్పింది. హైదరాబాద్ లో ట్రాఫిక్ కష్టాలకు సంబంధించి అనేక సర్వేలు జరిగాయి. అందులో ముఖ్యంగా హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ కూడా సర్వే చేశాయి. అందుకు సంబంధించిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందించింది. నగరంలో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టాలంటే రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని, ఫుట్ పాత్ లను నిర్మించాలని, ఫ్లైఓవర్స్, అండర్ పాస్ లు, ఆర్వోబీలు, ఆర్ యూబీలు నిర్మించాలంటూ ఆ నివేదికలు స్పష్టం చేశాయి. దీంతో ప్రభుత్వం ఆ దిశగా నిర్ణయం తీసుకుంది. వాటిని నిర్మించేందుకు నిధులను మంజూరు చేస్తూ పరిపాలనా ఉత్తర్వులను సైతం జారీ చేసింది.



Two lane flyover for traffic coming from Maharaja Agrasen junctio towards Road No.10 Banjara Hills

## రూ.6వేల కోట్లతో...

హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్ ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్.. హెచ్ సిటీ ప్రాజెక్టు పేరుతో చేపట్టే ఈ పనులకు ప్రభుత్వం రూ. 5,942 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో నగర వ్యాప్తంగా ఎక్కడెక్కడైతే ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయో అక్కడక్కడ ఫ్లైఓవర్స్, అండర్ పాస్ లు, ఆర్వోబీ, ఆర్ యూబీ, రోడ్డు విస్తరణ పనులను చేపట్టనున్నారు. వీటితోపాటు పాదాచారుల కోసం ఎక్కడెక్కడైతే అవసరముందో అక్కడక్కడా ఫుట్ పాత్ ల నిర్మాణం చేపట్టనున్నారు. వాటికి ఎటువంటి అంతరాయం లేకుండా లింకప్ చేయనున్నారు. దీంతో పాదాచారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పోనున్నది. ఈ పనులతో నగరంలో ట్రాఫిక్ సమస్య అన్నదే లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం. హెచ్‌సిటీలో భాగంగా జీహెచ్ఎంసీ పరిధిలోని ఆరు జోన్లలో ఐదు ప్యాకేజీల కింద ఈ పనులను చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించి పరిపాలనా అనుమతులు ఇచ్చింది. మొదటగా సికింద్రాబాద్ జోన్ లోని ఏఓసీ సెంటర్ చుట్టూ ప్రత్యామ్నాయ రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. ఇందుకోసం రూ. 940 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. అదే విధంగా శేరిలింగంపల్లి జోన్ లోని విప్రో జంక్షన్, ట్రిపుల్ ఐటీ జంక్షన్, ఖాజాగూడ అభివృద్ధి కోసం రూ. 837 కోట్ల నిధులను మంజూరు చేసింది. మియాపూర్ ఎక్స్ రోడ్డు నుంచి ఆల్విన్ ఎక్స్ రోడ్డు వరకు ఆరు వరుసల ఫ్లైఓవర్ ను నిర్మించనున్నారు. లింగంపల్లి నుంచి గచ్చిబౌలి వైపు మూడు వరుసలతో అండర్ పాస్ నిర్మాణం కోసం రూ. 530 కోట్ల నిధులను ఖర్చు చేయనున్నారు. ఇటు ఎల్బీనగర్ జోన్ లో టీకేఆర్ కమాన్ నుంచి మంద మల్లమ్మ చౌరస్తా వరకు 6 వరుసల ఫ్లైఓవర్ నిర్మాణం కోసం రూ. 416 కోట్లను కేటాయించగా, ఖైరతాబాద్ జోన్ పరిధిలో రైతిబౌలి నుంచి నానల్ నగర్ జంక్షన్ వరకు మల్టీ లెవల్ ఫ్లైఓవర్ ను నిర్మించేందుకు రూ. 398 కోట్ల నిధులను ఖర్చు చేయనున్నారు. అదేవిధంగా పంజాగుట్ట స్మశానవాటిక వద్ద అండర్ పాస్ ను నిర్మించనున్నారు. దీనితోపాటు పంజాగుట్టలోని నాగార్జున కూడలి నుంచి బంజారాహిల్స్ వైపుగా ఫ్లైఓవర్ ను నిర్మించనున్నారు. ఇందుకు సంబంధించి రూ. 210 కోట్ల నిధులను కేటాయించారు. అదేవిధంగా రూ. 124 కోట్లతో లింగంపల్లి ఆర్ యూబీ వద్ద ఫ్లైఓవర్ ను నిర్మించనున్నారు. రూ. 180 కోట్లతో మూసాపేటలోని వైజంక్షన్ వద్ద కూకట్ పల్లి నుంచి మూసాపేట వైపుగా వెళ్లే వాహనాల కోసం రెండు లైన్ల ఫ్లైఓవర్ ను నిర్మిస్తారు. దీనితోపాటు బాలానగర్ నుంచి కూకట్ పల్లి వైపుగా వెళ్లే వాహనాల కోసం 2 లైన్ల అండర్ పాస్ ను నిర్మించనున్నారు. వీటితోపాటు బంజారాహిల్స్ లోని పెన్షన్ ఆఫీస్ నుంచి రోడ్డు నెంబర్ 12 మీదుగా చెక్ పోస్ట్ వరకు రోడ్డు విస్తరణ పనులను చేపట్టనున్నారు. ఇందుకోసం రూ. 120 కోట్ల నిధులను కేటాయించారు. ఇటు ఫాక్స్ సాగర్ వద్ద స్టీల్ ఫ్లైఓవర్ ను నిర్మించనున్నారు. ఇందుకోసం రూ. 56 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించింది. శంషాబాద్, కాటేదాన్, మైలార్ దేవ్ పల్లి కూడళ్ల వద్ద ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం రూ. 200 కోట్ల నిధులను కేటాయించారు. వీటితోపాటు అవసరమైన మరిన్నిచోట్ల కూడా ఫ్లైఓవర్ల నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులను చేపట్టనున్నారు. నూతనంగా చేపట్టబోయే ఈ నిర్మాణాలతో ఇక హైదరాబాద్ లో ట్రాఫిక్ సమస్యే ఉండబోదని ప్రభుత్వం స్పష్టం చేస్తుంది. దీంతో నగరం అభివృద్ధిలో మరింత ముందంజలో ఉండనున్నదని ప్రభుత్వం పేర్కొంటుంది. ట్రాఫిక్ సమస్యలను తీర్చడమే కాకుండా వరద నీటి కష్టాలను తీర్చేందుకు సైతం ప్రభుత్వం పూనుకుంది. హెచ్ సిటీలో భాగంగా ఈ పనులను చేపట్టనుంది. ఎక్కడెక్కడైతే వరద నీరు నిలిచిపోతుందో అక్కడక్కడా ఆ సమస్య పునరావృతం కాకుండా చర్యలు చేపట్టనున్నది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల నగరవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నగర అభివృద్ధి కోసం బడ్జెట్ లో రూ. 10 వేల కోట్లను సైతం కేటాయించిందని గుర్తుచేస్తూ ఆ దిశగా అడుగులు వేస్తుండడం శుభపరిణామని పేర్కొంటున్నారు.






## రూపురేఖలు మారేలా..

హైడ్రా, మూసీ అభివృద్ధి, తాజాగా హెచ్ సిటీ ప్రాజెక్టుతో హైదరాబాద్ రూపు రేఖలు పూర్తిగా మారిపోనున్నాయని నిపుణులు చెబుతున్నారు. రూ. 940 కోట్లతో సికింద్రాబాద్ జోన్ లోని ఏఓసీ సెంటర్ చుట్టూ ప్రత్యామ్నాయ రహదారుల నిర్మాణం రూ. 837 కోట్లతో శేరిలింగంపల్లి జోన్ లోని విప్రో జంక్షన్, ట్రిపుల్ ఐటీ జంక్షన్, ఖాజాగూడ అభివృద్ధి.. మియాపూర్ ఎక్స్ రోడ్డు నుంచి ఆల్విన్ ఎక్స్ రోడ్డు వరకు ఆరు వరుసల ఫ్లైఓవర్ రూ. 530 కోట్లతో లింగంపల్లి నుంచి గచ్చిబౌలి వైపు మూడు వరుసలతో అండర్ పాస్ రూ. 416 కోట్లతో ఎల్బీనగర్ జోన్ లో టీకేఆర్ కమాన్ నుంచి మంద మల్లమ్మ చౌరస్తా వరకు 6 వరుసల ఫ్లైఓవర్ రూ. 398 కోట్లతో ఖైరతాబాద్ జోన్ పరిధిలో రైతిబౌలి నుంచి నానల్ నగర్ జంక్షన్ వరకు మల్టీ లెవల్ ఫ్లైఓవర్ రూ. 210 కోట్లతో పంజాగుట్ట స్మశానవాటిక వద్ద అండర్ పాస్, పంజాగుట్టలోని నాగార్జున కూడలి నుంచి బంజారాహిల్స్ వైపుగా ఫ్లైఓవర్ రూ. 124 కోట్లతో లింగంపల్లి ఆర్ యూబీ వద్ద ఫ్లైఓవర్ రూ. 180 కోట్లతో మూసాపేటలోని వైజంక్షన్ వద్ద కూకట్ పల్లి నుంచి మూసాపేట వైపుగా వెళ్లే వాహనాల కోసం రెండు లైన్ల ఫ్లైఓవర్ రూ. 120 కోట్లతో బంజారాహిల్స్ లోని పెన్షన్ ఆఫీస్ నుంచి రోడ్డు నెంబర్ 12 మీదుగా చెక్ పోస్ట్ వరకు రోడ్డు విస్తరణ పనులు రూ. 56 కోట్లతో ఫాక్స్ సాగర్ వద్ద స్టీల్ ఫ్లైఓవర్ రూ. 200 కోట్లతో శంషాబాద్, కాటేదాన్, మైలార్ దేవ్ పల్లి కూడళ్ల వద్ద ఫ్లైఓవర్లు వీటితోపాటు మరిన్ని చోట్ల ఫ్లైఓవర్స్, అండర్ పాస్, ఆర్వోబీ, రోడ్డు విస్తరణ, వరద నివారణ పనులను చేపట్టనున్నారు.



1.Proposed two way Flyover for traffic coming from KBR



# బాక్సాఫీస్ వద్ద పుష్పరాజ్ సునామీ

**మహా, హైదరాబాద్:**
భారతీయ బాక్సాఫీస్ వద్ద పుష్పరాజ్ సునామీ సృష్టిస్తున్నాడు. విడుదల రోజు నుంచే రికార్డులను తిరగరాస్తూ దూసుకుపోతున్నాడు. తాజాగా 'పుష్ప 2' చిత్రం వెయ్యికోట్ల వసూళ్ల మైలురాయిని చేరుకుంది. కేవలం ఆరురోజుల్లో ఈ ఘనతను సాధించిన తొలి భారతీయ సినిమాగా నిలిచింది. అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో మైత్రీమూవీ మేకర్స్ నిర్మించిన 'పుష్ప 2' తొలి రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద జైత్రయాత్ర సాగిస్తున్నది.
ఈ సినిమా ఆరు రోజుల్లో 1002కోట్ల కలెక్షన్స్ సాధించిందని బుధవారం మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. హిందీలో ఆరు రోజుల్లోనే 375 కోట్లు వసూలు చేసిందని, బాలీవుడ్‌లోనే ఇదొక రికార్డని నిర్మాణ సంస్థ పేర్కొంది. రాబోవు రోజుల్లో ఈ సినిమా మరికొన్ని రికార్డులను బద్దలు కొట్టడం ఖాయమని అభిమానులు అంచనా వేస్తున్నారు. ఇండియాతో పాటు విదేశాల్లో కూడా ఈ సినిమాకు అద్భుతమైన ఆదరణ లభిస్తున్నదని చిత్ర బృందం పేర్కొంది.

# ఆహార అలవాట్లపై రూమర్స్..

## మీడియాకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన సాయిపల్లవి



అగ్ర కథానాయిక సాయి పల్లవి గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ప్రేమమ్, ఫిదా, గార్గి సినిమాలతో తనకంటూ స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. రీసెంట్‌గా అమరన్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ భామ.. ప్రస్తుతం నాగ చైతన్యతో తండేల్ అనే సినిమా చేస్తుంది. అయితే సాయి పల్లవి వెజిటేరియన్ అన్న విషయం తెలిసిందే. ఇప్పటికే చాలా ఇంటర్వ్యూలో ఈ విషయం గురించి ప్రస్తావించింది. అయితే తాజాగా బాలీవుడ్ రామాయణం సినిమా కోసం సాయి పల్లవి నాన్ వెజ్ మానేస్తుందంటూ తమిళ మీడియా ఒక కథనం ప్రచురించింది. దీంతో ఈ విషయం వివాదం అవ్వగా.. దీనిపై సాయి పల్లవి స్పందిస్తూ.. మీడియాకు వార్నింగ్ ఇచ్చింది. తమిళ అగ్ర మీడియా రామాయణ్ సినిమా గురించి రాస్తూ.. "సాయి పల్లవి ఇప్పుడు బాలీవుడ్‌లో రామాయణం అనే ప్రాజెక్ట్‌లో నటించబోతుంది. దీనికోసం షూటింగ్ ముగిసే వరకు ఎలాంటి నాన్ వెజ్ ముట్టుకోకుడదని తాను నిర్ణయించుకున్నట్లు తెలిపింది. అలాగే మంసాహారం తినకుండ విదేశాలకు వెళ్లినప్పుడు తనతో పాటు చెఫ్‌ను కూడా వెంట తీసుకువెళుతుంది. ఈ చెఫ్ సాయిపల్లవి కోసం వెజ్ డిన్నర్ తయారు చేస్తారు" అంటూ రాసుకోచ్చింది. అయితే దీనిపై ఘాటుగా స్పందించింది సాయి పల్లవి చాలా సార్లు, దాదాపు ప్రతిసారి.. నా మీద వచ్చే పుకార్లు లేదా తప్పడు వార్తలను పట్టించుకోను. ఈ విషయం దేవునికి కూడా తెలుసు. ముఖ్యంగా నా సినిమా రిలీజ్‌లు, అనౌన్స్‌మెంట్‌లు వచ్చినప్పడు ఇలాంటివి ఎక్కువగా వ్యాపిస్తాయి. అయితే ప్రతిసారి ఇలా అవుతుంటే మాత్రం స్పందించక తప్పదు. నెక్స్ట్ టైం ఇలాంటి తప్పడు వార్తలను అగ్ర మీడియాలు కానీ వాటికి చెందిన సోషల్ మీడియా పేజీలు కానీ ప్రచురిస్తే నా తరపు నుంచి చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది అంటూ సాయి పల్లవి రాసుకోచ్చింది.

# రజనీ అభిమానులకు డబుల్ ట్రీట్



**మహా, హైదరాబాద్:**
ఇండియన్ సూపర్ స్టార్ రజనీకాంత్ రేపు (12న) తన 74వ పుట్టినరోజు జరుపుకుంటున్న విషయం తెలిసిందే. మరోవైపు సినిమా ఇండస్ట్రీలో 50 ఏళ్లు పూర్తి చేసుకోబోతున్నాడు. ఇదిలావుంటే ఆయన బర్త్‌డే కోసం అభిమానులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. 'వెట్టాయన్' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న తలైవా ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఈ సినిమాను సన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా.. నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహిర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తమిళ చిత్రసీమలో ఉన్న టాప్ దర్శకుల్లో ఒకరైన లోకేష్ కనగరాజ్‌తో రజనీకాంత్ జోడీ కట్టుతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. గోల్డ్ స్మగ్లింగ్‌కు సంబంధించిన కథాంశంగా ఈ చిత్రం రూపొందుతుండగా ఇప్పటికే విడుదలైన ప్రోమో ఆకట్టుకుంటుంది.అయితే ఈ సినిమా నుంచి తలైవా బర్త్ డే కానుకగా.. రిలీజ్ డేట్ తో పాటు స్పెషల్ గ్లింప్స్ వదలనున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై ఈరోజు రాత్రి క్లారిటీ రానుంది. మరోవైపు తలైవా నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'జైలర్'. గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి ఈ చిత్రం రూ.600 కోట్లకు పైగా వసూలు చేసింది. సన్ పిక్చర్స్ నిర్మాణంలో వచ్చిన ఈ సినిమాకు నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించాడు. అయితే ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందని దర్శకుడు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సినిమా రెండో భాగానికి కూడా నెల్సన్ దర్శకత్వం వహించనున్నాడు. అయితే ఈ మూవీ అనౌన్స్‌మెంట్‌ను కూడా తలైవా బర్త్‌డే రోజు ప్లాన్ చేసినట్లు తెలుస్తుంది. దీంతో రజనీ అభిమానులు రెట్టింపు ఆనందంలో ఉన్నారు.

# ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన మోహన్ బాబు



**మహా, హైదరాబాద్:**
టాలీవుడ్ సీనియర్ నటుడు మంచు మోహన్ బాబు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈ విషయాన్ని ఆయన వైద్యులు వెల్లడించారు. మంచు కుటుంబ వివాదం నేపథ్యంలో అస్వస్థత.. హైబీపీ తదితర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన మంగళవారం రాత్రి ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. టాలీవుడ్ సీనియర్ నటుడు మంచు మోహన్ బాబు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. మంచు కుటుంబ వివాదం నేపథ్యంలో అస్వస్థత.. హైబీపీ ఒళ్ళు నొప్పులు, ఆందోళన వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన మంగళవారం రాత్రి ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆసుపత్రిలో రెండు రోజులుగా చికిత్స పొందుతున్న ఆయన.. చికిత్స అనంతరం గురువారం మధ్యాహ్నం 2 గంటలకు డిశ్చార్జ్ అయ్యారు. ఈ విషయాన్ని ఆసుపత్రి సిబ్బంది వెల్లడించింది.

# ధనుష్‌తో వివాదం.. నయనతారకు మద్రాసు హైకోర్టు నోటీసులు



'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీ విషయంలో లేడీ సూపర్ స్టార్ నయనతార, తమిళ స్టార్ నటుడు ధనుష్ మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ డాక్యుమెంటరీలో పర్మిషన్ లేకుండా 'నేనూ రౌడీనే' మూవీలోని మూడు సెకండ్ల క్లిప్పింగ్‌ను వాడుకున్నారంటూ ధనుష్ ఇటీవలే మద్రాసు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నయన్ దంపతులతోపాటు వారికి చెందిన రౌడీ పిక్చర్స్‌పై దావా వేశారు. దీనిపై తాజాగా మద్రాసు హైకోర్టు విచారణ జరిపింది. ఈ వ్యవహారంపై జనవరి 8వ తేదీలోపు సమాధానం ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు నయన్ దంపతులతోపాటు నెట్‌ఫ్లిక్స్‌కు నోటీసులు జారీ చేసింది.విఘ్నేష్ దర్శకత్వంలో వహించిన 'నానుమ్ రౌడీ దాన్' (2016) సినిమా నయన్ జీవితంలో కీలకం. ఆ సినిమా సమయంలోనే వారిద్దరూ ప్రేమలో పడ్డారు. అందుకే అందులోని సన్నివేశాలను, పాటలను డాక్యుమెంటరీలో ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో.. దానికి సంబంధించిన ఎన్‌వోసీ(అనుమతి పత్రం) కోసం ఆ చిత్ర నిర్మాతైన హీరో ధనుష్‌ని డాక్యుమెంటరీ మేకర్స్ సంప్రదించారు. రెండేళ్లపాటు పోరాడినా ధనుష్ మాత్రం అందుకు అనుమతి ఇవ్వలేదు. డాక్యుమెంటరీ స్ట్రీమింగ్‌కి వస్తున్న నేపథ్యంలో రీసెంట్‌గా ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్‌లో 'నానుమ్ రౌడీ దాన్' సినిమాలోని మూడు సెకన్ల క్లిప్స్ ఉండటంతో, అందుకు నష్టపరిహారంగా 10కోట్ల రూపాయలు డిమాండ్ చేస్తూ నయనతార టీమ్‌కు ధనుష్ లీగల్ నోటీసులు పంపారు. దాంతో మనసు నొచ్చుకున్న నయనతార.. ధనుష్‌కు భారీ లెటర్‌ని రాసింది. ఇందులో ఆయనపై తీవ్ర విమర్శలు చేసింది. దీంతో ఆగ్రహించిన ధనుష్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు నయన్ దంపతులపై దావా వేశారు.

# ఆ పాత్రల కోసం ఎదురుచూస్తున్న - అమృత అయ్యర్



'హను-మాన్' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది మలయాళీ భామ అమృత అయ్యర్. ఆమె కథానాయికగా నటిస్తున్న తాజా చిత్రం 'బచ్చలమల్లి'. అల్లరి నరేష్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి సుబ్బ మంగాదేవి దర్శకుడు. ఈ నెల 20న విడుదలకానుంది. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అమృత అయ్యర్ మాట్లాడుతూ "హను-మాన్' షూటింగ్ టైంలోనే ఈ కథ విన్నా. బాగా నచ్చింది. 80 దశకం నేపథ్యంలో జరిగే ఈ కథలో నేను సిటీ అమ్మాయిగా కనిపిస్తా. తనది చాలా సున్నితమై స్వభావం. కుటుంబం అంటే ప్రాణం. అలాంటి అమ్మాయి ప్రేమలో పడితే ఏం జరిగిందన్నది ఆసక్తికరంగా అనిపిస్తుంది. నరేష్, నాకు మధ్య వచ్చే సన్నివేశాలు భావోద్వేగభరితంగా సాగుతాయి' అని చెప్పింది. కెరీర్ ఆరంభం నుంచి అభినయ ప్రధాన పాత్రలను ఎంచుకుంటున్నానని, ఈ సినిమాలో తన నటనకు మంచి మార్కులు పడతాయని అమృత అయ్యర్ ఆశాభావం వ్యక్తం చేసింది. తెరపై మహారాణి పాత్రల్లో కనిపించాలన్నది తన కల అని, అలాగే యాక్షన్ ప్రాధాన్యం

# ప్రభాస్ స్పిరిట్ సినాప్సిస్ ఇదేనట..!



గ్లోబల్ స్టార్ ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ ఎవెయిటెడ్ క్రేజీ ప్రాజెక్ట్ స్పిరిట్. యానిమల్ ఫేం సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాకు సంబంధించి ఏదో ఒక వార్త నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై రోజురోజుకీ అంచనాలు పెంచేస్తుందని తెలిసిందే. స్పిరిట్ ఎలా ఉండబోతుందో సినాప్సిస్ రూపంలో హింట్ ఇచ్చేసి క్యూరియాసిటీ పెంచేస్తున్నారు మేకర్స్.నెట్టింట రౌండప్ చేస్తున్న సినాప్సిస్ ప్రకారం.. న్యాయాన్ని నిలబెట్టేందుకు కృషి చేసే నిజాయితీ, అంకితభావం కలిగిన పోలీస్ (ప్రభాస్)

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com